Reg. No. 1118. విడిపత్రిక అణ్ణన్నర.

ఆంధ్రపత్రిక

Founder : K, NAGESWARA RAO

VOL. 30. ANDHRA PATRIKA, MADRAS. THURSDAY, 3-2-1944 No. 256

టర్కీలో మళ్లీ భూకంపం

ఉ॥ టర్కీలో ఒకపట్టణం పూర్తిగా ధ్వంసమైనది

అత్యధిక జననష్టం, ఆస్తినష్టం

అంకారా, ఫిబ్రవరి 1:

టర్కీలో భూకంపం కలిగి 25,000 జనాభాగల జెకీజ్ అనుపట్టణం నాశనమైనది. ప్రజలు అనేకులు చనిపోయిరి. చాలామంది గాయపడిరి. 50 సెకండ్లు భూమి కంపించింది.

—ఉత్తర టర్కీలో ఇస్తాన్‌బుల్ నగరానికి 780 మైళ్లు పశ్చిమంగా, నల్లసముద్రానికి 60 మైళ్లి దూరంలో జెకీజ్ వునికి.

కాండిలీలోని భూస్థితి పరిశోధనాలయానికి ఇస్తాన్‌బుల్ నగరానికి మధ్య వర్తమానం తెలుసుకునేటందుకు మార్గంలేకుండా పోయింది.

అంకారా రాష్ట్రంలోని మూడుగ్రామాలు అంకారాకు 110 మైళ్లలోని కాస్టామునీ అనే ప్రదేశంకూడా భూకంపంవల్ల దెబ్బతిన్నవి. అంకారామండలంలో 103 స్థురు మరణించిరి. 90 మంది గాయపడిరి. 800 యిండ్లు నాశనమైనవి.

భూకంపచరంపర

టర్కీలో గత రెండు మూడేండ్లుగా వరుసగా భూకంపములు వస్తూనేవున్నవి. పోయిన సంవత్సరం నవంబర్ ఆఖరు, డిసెంబర్ ఆరంభం మధ్యకాలంలో కంపం వచ్చి 20,000 మంది నిలవ నీడలేకుండా పోవడం, 4,016 మంది మరణించడం, 4,471 మంది గాయపడడం సంభవించింది.

బర్మింగ్‌హాం భూస్థితి పరిశోధన కేంద్రములో భూకంప సూచనలు తెలియవచ్చినవి. నల్లసముద్రం దాపులోనో, అజోర్స్ ప్రాంతానికి ఉత్తరంగానో అతి వినాశకరమైన భూకంపం కలిగినట్లు తెలియవచ్చింది.

రాత్రి అంకారా రేడియో ప్రకటన ప్రకారం, జెకీజ్‌లో నూటికి 80 వంతుల ఇండ్లను నాశనంజేసిన భూకంపం 20 సెకండ్లు మాత్రమే వుండినది.

బర్లిన్‌పై మళ్లీ ఉగ్రమైన దాడి

83 మిత్రవిమానాల నష్టం

లండన్, ఫిబ్రవరి 1:—

మొన్నరాత్రి అధికసంఖ్యాకమగు బ్రిటిషు విమానాలు బర్లిన్‌మీద దాడి గావించినవని అధికారప్రకటన తెలుపుచున్నది. కొంతసేపు తరువాత బెర్లిన్ మసిలాటో విమానాల సైమానికులకు బర్లిన్‌లో పెద్దమంటలు కన్పించెను. ఇతరవిమానాలు మధ్య పశ్చిమ జర్మనీల ప్రాంతాలమీద దాడిసలిపి జర్మను జలములలో మందుగుండులను నాటెను. పహరాదళ విమానాలు రెండు జర్మను విమానాలను ధ్వంసంచేసెను. 83 మిత్రవిమానాలు కన్పించలేదు.

నిన్నరాత్రి బర్లిన్‌మీద జరిగినదాడి యిటీవల నాలుగురోజులలో మూడవది- ఈ మూడు దాడులలో మనవిమానాలు మొత్తంమీద 5000 టన్నులకు పైగా బాంబులు పడవేసెను. నాలుగురోజుల క్రితం ప్రారంభమైన యీ అఖండ దాడిని బ్రిటిషువిమానాలు ఈ దినంకూడా భీషణముగా సాగించెను. బర్లిన్ యుద్ధం నవంబరు 18 వ తేదీని మొట్టమొదటి దాడితో ప్రారంభమైనప్పటినుండి యింతవరకు 21000 టన్నుల బాంబులకు పైగా బర్లిన్‌మీద వేయబడెను.

పాన్‌డికలేమీద దాడి

అమెరికా విమానాలు యీ దినం పాన్‌డికలే యందలి- సైనిక లక్ష్యాలపై దెబ్బతీసెను.

బర్లిన్ స్వీడెన్లమధ్య టెలిఫోను తెగిపోయెను

స్టాక్‌హోము, జనవరి 31:

ఈ దినం సాయంత్రం తిరిగి బర్లిన్ స్వీడెన్లమధ్య టెలిఫోను సంబంధం తెగిపోయెను.

ఆంధ్రపత్రిక ప్రత్యేక సంచికలు

(పుట్టు 1/8 పే॥)

త్రి చిత్రకుల వేంకటరమణ సిద్ధాంతిగారిచే గుణదిదినది

1000 ప్రతులు రు 175/ 100 ప్రతులు. 20/ పోస్టింగ్. పోస్టేజి ప్రత్యేకము ఒకేసారి చెయ్యి ప్రతులు కొనిన వ్యాపారస్థుల చిరునామా మీద పత్రికమీద ఉచితముగా ప్రకటించెదము. ఆర్డరుతోపాటు నగదు పంపి అడ్వర్టైజుగా పంపుము వివరములకు : మేనేజరు.

ఆంధ్రపత్రికా కార్యాలయము, మద్రాసు.

హాలిఫాక్సుప్రకటన ప్రభుత్వాభిప్రాయంకాదు

కామన్సులో చర్చిలు ప్రకటన

లండను, ఫిబ్రవరి 1:—

బ్రిటిషుప్రభుత్వం పట్టిన కామన్వెల్త్ సహకారాన్నిగూర్చి హాలిఫాక్సు ప్రసంగించలేదని కామన్సుసభలో నేడు చర్చిల్ ప్రకటించెను. అయితే హాలిఫాక్సు ప్రకటన అవసరమైనదనీ, కావలసిన పరిశీలనకు చాల గొప్పగా తోడ్పడుతుందని ఆయన అభిప్రాయపడెను.

కామన్వెల్తు పాలసీ ఎప్పటికప్పుడు నిర్ణయం కావడానికి ప్రస్తుతం డొమినియనుల నాయకుల మధ్య జరిగే సంప్రదింపులు సరిపోతవా అని ఎడ్గార్ గ్రాస్‌విల్ అడిగిన ప్రశ్నకు సమాధానంగా చర్చిలు పైవిధంగా చెప్పెను.

త్వరలో లండనులో సమావేశం కాబోయే సభలో ఆ సమస్యలు చర్చింపదగినవని చర్చిలు నుడివెను.

టోకియోవరకు జపానును తరుమడం



ప్రెసిడెంటు రూజువెల్టు

ప్రాచ్యరంగంలో మిత్రరాజ్యాల యుద్ధాశయం

ఖైదీలపట్ల అత్యాచారములు జరిపినవారికి శిక్షలు తప్పవని రూజువెల్టు హెచ్చరిక

వాషింగటను, ఫిబ్రవరి 1 —

నేటిదినం పత్రికాప్రతినిధుల సభలో రూజువెల్టుగారు ముచ్చటిస్తు బర్మా మలయా జావాలనుండి టోకియోవరకు జపానువారిని తరిమివేయుటయే మిత్రరాజ్యాల సంకల్పమనియు, ఖైదీలపట్ల అత్యాచారములను జరిపినవారిని వెదకిపట్టి మిత్రరాజ్యాలవారు తగుశిక్షలు విధించెదరనియు చెప్పిరి.

సామ్రాజ్యతత్వాన్ని మస్లిములు బలపర్చుటలేదు

విమర్శకులకు జిన్నా సమాధానం

పాకిస్థాను సంపాదనకు నిర్మాణ కార్యక్రమం

బొంబాయి, ఫిబ్రవరి 1:

నేటిదినం బొంబాయి జిల్లా మహమ్మదీయ విద్యార్థుల ఫెడరేషను స్వాగత పత్రానికి ప్రత్యుత్తరమిస్తూ పాకిస్థాను సంపాదనకు ఒక నిర్మాణ కార్యక్రమాన్ని జిన్నాగారు సూచించిరి. విద్యార్థులు కేవలము పుస్తకములు చదవి పరీక్షలయందు దుత్తీర్ణులగుటతో తృప్తిపడక దేశపరిస్థితులను గమనించుచు దేశాభ్యుదయమునకు తోడ్పడుచుండవలె నని ఉద్బోధించిరి.

నిర్మాణ కార్యక్రమము

పాకిస్థానుసంపాదనకు నిర్మాణ కార్యక్రమము సూచిస్తూ జిన్నాగారిట్లు చెప్పిరి:— నేటిదినం లక్షలాది మహమ్మదీయులు ముస్లిలీగులో సభ్యులుగ చేరియున్నారు సభ్యులుగ చేరకపోయినను లీగు ఆశయములను అంగీకరించు అసంఖ్యాకులగు మహమ్మదీయులున్నారు. ఈ దేశంలోని మహమ్మదీయులలో నూటికి 99 మంది కి ముస్లింలీగు ప్రతినిధి సంస్థ యని చెప్పుట అతిశయోక్తి కాజాలదు. ఇంతవరకు జరిగిన కృషిఫలితంగ సాధించవలసిన లక్ష్యం విషయమై మహమ్మదీయులలో ఐక్యత ఏర్పడినది. కార్యవిధానమునందు ఐక్యత సమకూరవలసియున్నది. పాకిస్థానుసాధనకు సాంఘిక ఆర్థిక రాజకీయ విద్యాభివృద్ధులు పునాదులు. మరొక రాజ్యపు ఆధిపత్యమునకు మనము లోబడి యున్నంతకాలము మన ఆర్థికస్థితి ఈ విధముగనే యుండును. పట్టుదలతో ఈ చతుర్విధకార్యక్రమమును మనము కొనసాగించుకొనిన మన ఆశయము సఫలము కాగలదు.

ముస్లిలీగు వార్షికసమావేశం జరిగిన పిమ్మట రాజకీయపరిస్థితులలో ఎట్టిమార్పు కలుగలేదు. పాకిస్థానుకోరికను ఆక్షేపించుచు మామూలుప్రకారమే నిస్సారమగు ఆక్షేపణలు తెలుపబడుచున్నవి. మహమ్మదీయులు బ్రిటిషుసామ్రాజ్యతత్వమునకు అండగ నిలచియున్నారనియు, స్వాతంత్ర్య సంపాదనకు అడ్డుతగులుచున్నారనియు కొత్తగ ఒక ఆరోపణ గావింపబడుచున్నది. పాకిస్థాను కోరికలో మహమ్మదీయ స్వాతంత్ర్యముతోపాటు హిందూస్వాతంత్ర్యముకూడ ఇమిడియున్నది. నేను స్వతంత్రభారతదేశమునకు మొదటి ప్రధానిగ నుండి మంత్రివర్గమును నేను ఏర్పరచవలెనని కొంతమంది హిందూనాయకులు గావించిన సూచన మహమ్మదీయులను వంచించుటకై గావింపబడినది. భారతదేశమంతయు హిందువులకు చేరినదను సిద్ధాంతమును మహమ్మదీయులెంతమాత్రము అంగీకరింప జాలరు.

బ్రిటను చైనా తదితర మిత్రరాజ్యాల పూర్తి సహకారంతో జపానువారిని బర్మా, మలయా, జావా మున్నగు ప్రాంతాలనుండి తరిమివేయుట కర్తవ్యము. ఫిలిప్పైనుదీవుల నుండి జపానువారిని తరిమివేయ, అమెరికావారెంత పట్టుదలతోనున్నారో మలయా జావాలనుండి శత్రువును తరిమివేయ బ్రిటను హాలండులుకూడ అంత పట్టుదలతోనున్నవి. ప్రాచ్యారంగంలో ఆక్రమిత రాజ్యాలనన్నిటినుండి శత్రువును తరిమివేయ సంకల్పించుకొనియున్నాము. తదనంతరం టోకియోవరకు శత్రువును తరుమడం మన ఆశయం. నివిధరంగాలలో ఎవరి ఆధిపత్యాన యుద్ధం సాగినప్పటికి, అందరి ఆశయంమాత్రం ఒకటే. ఈ ఆశయం సఫలమగుటకు నేలమీదను, సముద్రాలపైన, ఆకాశంలోను పూర్తి సహకారంతో మిత్రరాజ్యాలు పనిచేయగలవు. యుద్ధం సాగుకొలది ఎన్నోచిక్కు సమస్య లదయింపవచ్చును. కాని ఇంతవరకు కలిగిన అనభవమును దృష్టియందుంచుకొని పరస్పరసద్భావముతో ఇట్టి చిక్కు సమస్య లన్నిటిని మిత్రరాజ్యములు పరిష్కరింపగలవని నా నమ్మకము.

జపాను అత్యాచారాలు

తమ అదీనమునందున్న సైదీల విషయమున జపానువారు

2-వ పేజీ చూడుడు

రష్యారాజ్యాంగవిధానం

సైనిక వ్యవహారాల్లో రాష్ట్రాలకు స్వాతంత్ర్యం

విదేశాంగ కార్యదర్శి మాలటోవ్ ప్రకటన

మాస్కో, ఫిబ్రవరి 1 —

విదేశములతో వివిధ సోవియటు రాష్ట్రములు స్వతంత్రంగా సంబంధములు కల్పించుకోగలవనీ, సంధిపత్రములు వ్రాసుకోగలవనీ సోవియటు రష్యానాయకుడు మోలొటోవ్ నేడు ప్రకటించెను. ఏరాష్ట్రానికా రాష్ట్రం స్వతంత్రంగా సైన్యాలనుఏర్పరచుకోవచ్చునని ఆయన చెప్పెను.

వివిధరాష్ట్రముల విదేశాంగ వ్యవహారశాఖలకు అనుగుణమైన ఏక సోవియటురష్యా విదేశాంగశాఖ పునర్నిర్మాణ మవుతుందని ఆయన చెల్లడించేసెను.

వివిధ రాష్ట్రములు తమ తమ సైన్యశాఖలను నిర్మించుకున్నందువల్ల రష్యా సైన్యపుబలం, దాని శక్తి ఇనుమడిస్తుందని మొలొటోవ్ ప్రసంగించెను. సోవియట్ రష్యా శత్రువులకు ఈ విషయంలో ఏమీ సందేహం వుండనక్కరలేదని చెప్పెను.

బాల్టిక్ రాజ్యవిముక్తి

లిథువేనియా, ఎస్టోనియా, లట్వియా, మాల్డేవియా, కరేలో - ఫిన్నిష్ రిపబ్లిక్ దేశములను వేగం బంధవిముక్తుల జేయుటకై సర్వప్రయత్నములు చేయవలెనని మొలొటోవ్ ప్రకటించెను. రష్యా విదేశాంగనీతిని గురించి మోలొటోవు ఇట్లనెను. "రష్యావునికిలెక్కపెట్టకయే లోకం ప్రవర్తించిన రోజులు గతించినవి. విదేశములనేదు రష్యాతో సంబంధములను కల్పించుకొని, వాటిని పెంపొందించుకోవలెనని ఉత్సాహపడుతున్నవి. యుద్ధం జరుగుతూవుండగానే, విదేశములతో రష్యాసంబంధములు అభివృద్ధి అవుతున్నవి.

"యుద్ధ సమయంలోనే ప్రప్రథమంగా బ్రిటన్, అమెరికాలతో మైత్రి యేర్పడడమే కాక బడ్జంబడికలు కుదిరినవి. సోవియట్ రష్యా, బ్రిటన్, అమెరికాల నాయకత్వాన హిట్లర్ వైరివర్గం కలిసి కూటమిగా ఏర్పడింది. స్వాతంత్ర్యం వాంఛించే దేశములకు ఆకూటమి యెంత ముఖ్యమో వేరుగా చెప్పనవసరం లేదు. విదేశములతో మైత్రిని బలపఱచుకునేటందుకు రష్యా సంకల్పించినందుకు రష్యా-జెకో సంధియే నిదర్శనం.

"మాస్కో-టెహరాన్ సభలు హిట్లర్ వైరివర్గాన్ని పదిలపఱచడంలో చాల ప్రముఖస్థానాన్ని గలిగివున్నవి. ఆసభల మూలాన విజయంసత్వరంగా సాధ్యమవుతుందని మిత్రమండలిప్రజానీకం దృఢంగా విశ్వసిస్తున్నది."

మొలోటోవ్ ప్రతిపాదనలకు సుప్రీం సోవియట్ రెండు సభలు (రష్యా పార్లమెంటు) అంగీకరించి విదేశాంగనీతి, సైన్యసమీకరణలలో రాష్ట్రీయస్వాతంత్ర్యాన్ని ఆమోదించింది. సభ్యులు చేతులు పైకెత్తి వోట్ చేశారు.

సుప్రీం సోవియట్ ప్రథమ ఉపాధ్యక్షుడు

రష్యా సుప్రీం సోవియట్ సభకు ఉపాధ్యక్ష పదవిని ప్రప్రథమంగా కల్పించడమైనది. ఆ పదవి నికోలే స్వెర్నిక్‌గారికి లభ్యమైనది.

రష్యన్లు కింగిసెప్ ఆక్రమించారు

ఎస్టోనియా సరిహద్దులో కడపటి పెద్ద పట్టణం

మాస్కో, ఫిబ్రవరి 1

ఎస్టోనియా సరిహద్దులో కడపటి పెద్ద పట్టణమగు కింగిసెప్‌ను తమ్మన్లు పట్టుకొన్నారని మార్షలు స్టాలిన్ యీదినం జారీచేసిన ప్రకటన తెలుపుచున్నది.

ఆ ప్రకటన యింకా యిట్లు తెలిపెను. లెనిన్‌గ్రాడ్‌రంగంలో సోవియటుసేనలు జయప్రదముగా తమ విజృంభణ నాగిస్తూ లూగానదిని దాటగల్గెను. సోవియటుసేనలు నేర్పుతో శత్రుపార్శ్వమున ముట్టడించి నార్వాదిశలోనుండే కింగిసెప్ అను ముఖ్య పట్టణమును రైల్వేస్టేషనును ఆక్రమించెను. జర్మను ప్రతిఘటనకు యీ స్థలము ముఖ్య కేంద్రముగా నుండెను. ఈ జయము సాధించిన సైనికదళాలకు కింగిసెప్ అను పేరు నామకరణము చేస్తారు. వారి గౌరవార్థం మాస్కోలో 124 ఫిరంగులు 12 సార్లు సంధ్యలను ప్రేల్చెను.

కింగిసెప్‌స్టేషను లెనిన్‌గ్రాడ్ నార్వా రైల్వేమార్గములో ఎస్టోనియా సరిహద్దుకు 9 మైళ్లి దూరమున కలదు. ఆ పట్టణం సోవియటు సేనలకు వశమగుటకు ముందు వీధులలో దారుణమగు పోరు జరిగెను.

ఓర్లా ఆక్రమణ

ఎస్టోనియా సరిహద్దుకు ఒక మైలు దూరములో గల ఓర్లాను ఆక్రమించినట్లు సోవియటుప్రకటనలో కలదు.

పండిత నరేంద్రజీకి శిక్ష

హైదరాబాదు, ఫిబ్రవరి 2 —

గుల్బర్గాలో ఆక్షేపణీయమైన ఉపన్యాసంచేసినందుకు సైజాంరాజ్య ఆర్యప్రతినిధి సభాకార్యదర్శి పండిత నరేంద్రజీగారికి హైదరాబాదు రక్షణ నిబంధన 37 క్రింద ఒక సంవత్సరం కఠినశిక్ష రూ 500 జరిమానా జానిని చెల్లించకపోతే మరి 6 నెలల కఠినశిక్షను స్పెషలు మేజిస్ట్రేటు నిన్న సాయంత్రం విధించెను.

తన సర్వాధికారాన్ని నిలబెట్టుకొన బ్రిటను శ్రద్ధ

మిత్రతంత్రాలు: శ్రీనివాసశాస్త్రిగారి అభిప్రాయం

'శాంతిసమావేశంలో పాల్గొనవలసినవారు ఉత్తమ స్వభావులై ఉండాలి'

మదరాసు, ఫిబ్రవరి 2:—

గౌ॥ వి. శ్రీనివాసశాస్త్రిగారు నిన్న సాయంకాలం యుద్ధానంతర పునరుద్ధరణ గూర్చి ఉపన్యాసాలను ప్రారంభించుచు, ముందుగా సుస్థిరశాంతిస్థాపనగూర్చి ముచ్చటించిరి.

యుద్ధానంతరం శాంతిసభలో శాశ్వతంగా శాంతి కుదుర్చుటకు తప్పక యత్నములు జరుగును. అట్టి సభకు వెడలు వివిధ దేశప్రతినిధులు తమ జాతీయుల యెడ పూర్ణాభిమానము గల్గి, ఉత్తమస్వభావులై యుండవలెను. తిరిగి యుద్ధంజరిగే అవకాశం లేని పరిస్థితులు యేర్పాటు చేయాలని ప్రపంచంలో అందరు ఆశించుచున్నారు. అందుకు విలువగల సూచనలను పెద్ద పెద్ద వేదాంతులు, ధీమంతులు, మతాధిపతులు, గ్రంథకర్తలు చేస్తున్నారు. యుద్ధంలో శత్రువునిగి యుద్ధకార్యాలను కొనసాగించుచు, అనంతర కార్యాలగూర్చి తలపోయ తీరుబాటులేని పెద్దలు కొందరున్నారు. వారిని మొదటిరకంవారు వారి అభిప్రాయం చెప్పమని బ్రతిమిలి చేయుచున్నారు. అధికారమునందున్న రాజనీతిజ్ఞులు ఒకటి రెండు విషయాలు చెప్పిరి. అవి పూర్తి ప్రకటనలు కాకున్నా అవి భావిసమస్యలను పరిష్కరించుటకు కొట్లుపయోగపడునో పరిశీలింపవలసియుంది.

చర్చిలుమార్గం బాగులేదు

చర్చిలు ఈడెను వర్గంవారు యుద్ధం ఎప్పుడూ జరుగకుండా చేసే ఉద్దేశంతో లేరని నాకు తోస్తున్నది. ఇంగ్లాండును తిరిగి సర్వాధికారములతో నిలబెట్టుటకే వారు శ్రద్ధవహించుచున్నట్లున్నారు. అంతర్జాతీయసంస్థను స్థాపించి ప్రపంచ వ్యవహారాలు నిర్వహించునట్లు చేయుట నిరుపయోగమని ప్రాత అనుభవంతలన తెలియుచున్నదని వారభిప్రాయపడుచున్నట్లుంది.

ప్రపంచాన్ని తూర్పు, పడమర భాగాలని రెండుభాగాలు చేసి, రెండు పరిపాలనా సంఘాలు స్థాపించుట మంచిదని వారు ప్రస్తుతానికి అనుకొంటున్నట్లుంది. ఇంగ్లీషు మాట్లాడే జాతులు ఒకటిగా వుండాలి అని చర్చిలు తరుమ అంటున్నాడు. అంటే ఇంగ్లాండు అమెరికాలు ఈ రెండు దేశాలు తమశక్తులను కూడదీసుకొని ప్రపంచమంతటి తగవులు పరిష్కరించుటకు తన యేర్పాటులు చేసినచో వారు తలుచుకుంటే ప్రపంచశాంతి భద్రంగా కాపాడబడును. అట్లాజరగాలని, జరుగునని చర్చిలు ఉద్దేశం.

ఏ ఒకటి రెండు రాజ్యాలుగాని, ఎంత అధికారరీతిలోనున్నాసరే, ఎంతమంచి ఉద్దేశ

2 వ పేజీ చూడుడు

రాజకీయ ఖైదీలను విడుదల చెయ్యాలి

అ॥ భా॥ ట్రేడ్‌యూనియన్ సంఘ తీర్మానం

బొంబాయి, ఫిబ్రవరి 1:—

రాజకీయఖైదీలనూ, నిర్బంధితులనూ విడుదల చెయ్యాలెనని, బొగ్గుగనులలో స్త్రీలను పనిచెయ్యటానికి అనుమతినిచ్చిన భారతప్రభుత్వ వైఖరికి అసమ్మతిని తెలుపుచునూ అ. భా. ట్రేడ్ యూనియను కాంగ్రెసు సామాన్యసభ్య సమావేశం వారీవాళ తీర్మానించారు.

దేశమును చిన్నఖండములుగా విభజింపరాదు

భారతదేశభద్రతకు ముప్పువాటిల్లును

సర్ జార్జి ఫుస్టరు అభిప్రాయము

లండను, ఫిబ్రవరి 1:—

పార్లమెంటు సభ్యుడును, రాజప్రతినిధి కార్యనిర్వాహకవర్గ మాజీ ఆర్థికసభ్యుడునగు సర్ జార్జి ఫుస్టరుగారు నేటిరాత్రి బ్రాడ్‌కాస్టు ఉపన్యాసము గావించుచు యిట్లు చెప్పిరి:—

భారతదేశమునకు పదిసంవత్సరముల ప్రణాళిక అవసరము. దానిని సంఘలరూపమున పొందుపరుపవలెను. సదరు సంఘలు తుదిసంధిపరిష్కారములోను మిత్రమండలి యుద్ధానంతర విధానములోను అంతర్భాగముగా నుండవలెను.

భారతదేశములో శాంతి అధికారము తొలగిపోవుచో ప్రాచ్యఖండ భద్రతకు ముప్పువాటిల్లును. అందువల్ల ప్రపంచశాంతికే భంగము కలుగును. స్వయంనిర్ణయాధికారం పేర, గతయుద్ధానంతరం మనము ఐరోపాలో చేసినట్లు ఈ ప్రాంతమును బాల్కనులవంటి చిన్నచిన్న దేశములుగా విభజించుట సమంజసముకాదు. ఇట్లు చేయుచో నవి బలహీనమై వెలుపలివారి ఉపద్రవమునకు లోనైయుండును. చిన్న చిన్న రాజ్యము లేర్పరుచుచో దేశమునకు స్వాతంత్ర్యము అభివృద్ధి చేకూర్చుటకు బదులు, క్రొత్త యుద్ధములకు కారణభూతులమయ్యెదము. ఆప్రాంత ప్రజలు ఒకరితో నొకరు కలిసి పని చేయవలెను. ప్రస్తుత స్థితిలో గత్యంతరములేదు: భద్రతకు సంబంధించిన నిజస్థితులను భారతదేశము, బ్రిటిష్ కామన్‌వెల్తు, అమెరికా, మిత్రమండలి వారందరు యెదుర్కొనవలసియున్నది.

ఇటలీలో దారుణ పోరాటం

పంచమసేన పురోగమనం

లండను, ఫిబ్రవరి 1:—

ఇటలీలో పంచమసేన కేంద్రస్థానంనుండి వార్త యిట్లు తెలుపుచున్నది:—

మిత్రసేనలు రోము దక్షిణముగా సముద్రతీరములో దిగినప్పటినుండి గత 48 గంటలుగా అక్కడ కడుదారుణపోరాటం సాగుచున్నది. మొండి పట్టుదలతో ప్రతిఘటిస్తున్న జర్మనుసైనికులు చాలామంది హతులగుచున్నారు. యుద్ధరంగమంతా జర్మను సైనికుల శవాలతో నిండియున్నది.

బ్రిటిషు అమెరికనుసేనలు ఆంజియో అగ్రస్థావరంనుండి ధీకరముగా పోరాడుతూ శత్రు ప్రతిఘటన ఎక్కువగా నున్నప్పటికి కాంపోలియోను స్విస్టెర్నా ప్రదేశాలు చేరెను. బ్రిటిషుసేన స్విస్టెర్నాడిలిటోరియా రైల్వేలైనును రోమునకు 17 మైళ్లి దూరములోదాటి ఆల్బన్ కొండలలో ఒక ఉన్నత ప్రదేశమున 300 గజాలు పురోగమించి కందకములు ఏర్పాటుచేసుకొనెను. తరువాత యీసేన అక్కడనుండి ఉపసంహరింపబడెను.

పంచమసేన అమెరికను సైనికుల పురోగమనం సాగుచున్నకొద్దీ క్యాసినోయందలి జర్మనుసేనకు ఉపద్రవం హెచ్చుచున్నట్లు యిటీవలివార్తలు తెలుపుచున్నవి. అమెరికను పదాతిదళములు టాంకులు ఆ పట్టణం ఉత్తరదిశలో రెండుమైళ్లలోగా నున్నవి. ఈదళములు రోమురోడును సమీపిస్తున్నవి.

ఏడ్రియాటిక కోస్తాలో కెనడా సైనికులు తీవ్రశత్రు ప్రతిఘటనను యెదిరించి కొంత ముందుకుపోగల్గిరి. అష్టమసేన రంగంలో యితర స్థలాలందు పహరా సైనికుల సంచలనం చురుకుగా నుండెను.

మార్షలు కౌన్సిల్‌రింగ్ ప్రస్తుతం సెట్టూనో ముఖప్రాంతమున నున్నట్లు జర్మన్ ఓవర్సీస్ వార్తాసంఘం యీరాత్రి తెలిపెను.

మార్షల్ దీవులలో అమెరికను సేనలు

కొన్ని స్థావరాలు ఏర్పరచుకొన్నవి

పెరల్ హార్బరు, ఫిబ్రవరి 1:—

మధ్యపసిఫికులో యుండే మార్షలు దీవులందు అమెరికనులు దిగిరని అధికారప్రకటన తెలుపుచున్నది.

రోయి, క్వాజాలీన్ అను స్థలాలపద్ద అమెరికనుసేనలు దిగి, కొన్ని స్థావరాలను ఏర్పరుచుకొనెను.

జపానుసేనలు దృఢముగా ప్రతిఘటిస్తున్నవనియు, యింతవరకు అమెరికను నష్టాలు మితంగానే యున్నదనియు అడ్మిరలునిమిట్జు ప్రకటించెను.

యుద్ధానికి పూర్వంనుండి యీదీవులు జపానువారిదై యున్నది. ఈదీవులలో సైనిక స్థావరములను జపాను దాచాపు పాతికేండ్ల నుండి బలపరచుచుండెను.

జయప్రకాశ్ విచారణ

న్యూఢిల్లీవదంతులు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 1:

పంజాబ్‌లో అరెస్టు కాబడి, అక్కడే చాలా కాలము నిర్బంధమునందున్న కాంగ్రెస్ సోషలిస్టు నాయకులు శ్రీ జయప్రకాశ నారాయణ గారిని విచారణకు తీసుకొని వత్తురని తెలియుచున్నది. వీరు ప్రస్తుతం ఢిల్లీ సోలీసు అధికారుల కస్టడీలో ఉన్నారట. యుద్ధ

పెండరు

పర్ధమయిన

వేరుశనగనూనె

ఫిబ్రవరి, మార్చి, ఏప్రిల్ నెలలలో నెలఒకటికి 1000 టన్నులు చొప్పున

సప్లయిచేయుటకు

పేరుపొందిన మిల్లుదార్లు, మర్చంట్లనుండి పెండర్లు కావలయును.

(పూర్తి మొత్తమునకు పెండరు యివ్వవలసినచో, నెలసరి కనీసము 100 టన్నులకు పెండరు యివ్వవచ్చును.)

అమ్మకపుదారుల స్టేషనునుంచి ఎఫ్.ఒ.ఆర్.కు సప్లయిచేయవలెను.

తక్కువ మొత్తపు పెండరు అంగీకరింపబడును.

పూర్తి వివరములకు క్రిందివారికి వ్రాయుడు:

THE VICTOR OIL CO., LTD.,
11, Clive Street, CALCUTTA.

... సు లు

... స్మాల్ కాజ్ కోర్టు
... నెం. 5500 of 1948.
... యర్ లైఫ్ అండ్ జనరల్ ఇన్సూ
... కంపెనీ. లిమిటెడ్.
... సం. గుడుమూర్తి, మెయిన్‌రోడ్, కాకినాడ.

ఇందుమూలమున తెలియపరచున

... దేమనగా, రు 969-5-3 రాబట్టుకొనుటకు దాని తెచ్చిన ప్రైదాదా చీఫ్ జడ్జిగారి యెదుట 4—2—44 పగలు 11 గం॥లకు విచారణకు వాయిదా వేయబడినది. టి. శ్రీనివాసరావు, వాదిరంపు అడ్వొకేటు.

శ్రీకాకుళం సబ్‌కోర్టులో
O. S. 3/34 E. P. 103/38
D. H:—యినగంటి వెంకట తీతయ్య మ్మగారు.
J. Ds:—పాలకోడేటి శరభరాజుగారు.

ఈ నెంబరులో డిక్రీహోల్డరు జడ్జి

మెంటు డెటర్ల తాలూకా రాజాం సబు డి॥ పారధి గ్రామంలో యున్న భూము లున్నూ పాలకొండ సబు డి॥ హొన్నేన పురం గ్రామంలోనున్న భూములున్నూ పై నెంబరు డిక్రి బాకీ రాజట్టే నిమిత్తం వేలంకు తీసుకునివచ్చినది. సదరు వేలం తే 20-3-44 న్కి వాయిదాపడినది గాన వలయుహారు శ్రీకాకుళం సెంట్రలు నాజరువారి ఆఫీసులో పూర్తియైన వివరములు కనుక్కొని వేలంలో పాడుకోవలెను.

G. V. R. జోగారావు,
డిక్రీహోల్డరుతరఫు వకీలు.

చిత్తూరు డిస్ట్రిక్టు కోర్టు
ఓ. పి. నెం. 10/-1944
చనిపోయిన వెంకటాపురం రామచంద్రా రెడ్డియొక్క అస్తుల విషయమై
మనువుదారు:—వెంకటాపురం మునెమ్మ.

ఇందుమూలమున తెలియపరచున

చేయునది మేమనగా చిత్తూరు డి॥ చంద్ర గిరి తాలూకా మిట్టపాళ్యం గ్రామములో యుండు వెంకటాపురం వెంకట్రెడ్డియొక్క భార్యయున్ను చనిపోయిన రామచంద్రా రెడ్డియొక్క తల్లియున్ను అయిన మనువు దారు వెంకటాపురం మునెమ్మ 11-1-1944 తేదిన యీ కోర్టువారికి సదరు రామచంద్రా రెడ్డికి రావలసిన బాకీలవిషయమై 1926 సం॥ యిండియన్ సక్సెషన్ ఆక్టు PartX ప్రకారం తనకు వారసు సర్టిఫికేటు యివ్వ వలయునని మనువు దాఖలుచేసి యున్నది. యీ మనువు నోటీసుకుగాను 21-2-1944 పగలు 11 ఘంటలకు వాయిదా వేయబడి యున్నది.

చిత్తూరు, 30-1-44. | పి. వెంకట సుబ్రమణ్యం నాయుడు, ఎం.ఎ., బి.ఎల్., మనువుదారు వకీలు.

ఎం. అండ్ ఎస్. ఎం. రైల్వే

గుర్తి - రాయచూరు మధ్య మిక్సెడ్‌బండ్లు రద్దుచేయబడుట.

1944 ఫిబ్రవరి 10-వ తేదీనుండి దిగువ తెలిపినబండ్లు రద్దుచేయబడును.

నెం 297 డి రాయచూర్ మిక్సెడ్
గుర్తి బయలుదేరుట గం॥ 10—05
రాయచూరు చేరుట ,, 17—00

నెం 298 డి రాయచూర్ మిక్సెడ్
రాయచూరు బయలుదేరుట గం॥ 7—50
గుర్తి చేరుట ,, 15—00

ఫెండరు

ఎం. అండ్ ఎస్. ఎం. రైల్వే

వీటర్‌గేజిలో గుంతకల్లు డిస్ట్రిక్టు

యొక్క దిగువ దాఖలా రెండు సబ్ డివిజనులు మెయిన్ లైనెన్సు కంట్రాక్టుకు సీలువేసిన టెండర్లు చీఫ్ యింజనీరు గారిచే కోరబడుచున్నవి.

(1) గుంతకల్ సబ్ డివిజను, కార్డులైను మీద 119/18 మైలు నుండి (మైనూరు పరిహద్దు హిందూపురం వద్ద) గుంతకల్ వరకున్ను, మెయిన్‌లైన్ మీద గుంతకల్లు నుండి దిగువపెట్టెవరకున్ను.

(2) గుంటూరు సబ్ డివిజను, గుంటూరు-మార్కాపుర బ్రాంచితో సహా, దిగువపెట్టనుండి తాడేపల్లి వరకు.

2. టెండర్లు నిర్ణీత ఫారములలో పంపవలెను. సదరు ఫారములు మద్రాసు, పార్కుటౌను, చీఫ్ యింజనీర్ గారి ఆఫీసులో ఒక్కొక్క సబ్ డివిజనుకు రు 10/-ల వంతున వెల్లించి తీసికొనవచ్చును. ఈ సొమ్ము తిరిగి వాపసు చేయబడదు. టెండర్లు 7-3-1944 మధ్యాహ్నము 12 గంటలకు మించకుండ, చీఫ్ యింజనీరుగారి ఆఫీసుకు చేరులాగున పంపుకొనవలెను. నిర్దేశిత ఫారములో లేని యే టెండరు విచారింపబడదు.

ఘనసారచందిని

ఎసర్, పనిడి, తెలుపుగల తగడు, మూత్రపు మంట, స్త్రీల బహుమూత్రాధులకు పత్రాయుధం. అడుపాడుమునకు చందిని లత్తరు నహా పెట్టె రు. 2-1-0. పోస్టేజి రు. 0-9-9.

పి. వి. ఏ. అండు కంపెనీ,
ఆయుర్వేద సరుజాలు, పెరిదేపి, నెల్లూరుజిల్లా.
మద్రాసు బ్రాంచి:—7, కీసమొదలివీధి, పా బౌక, పెద్దటూటికి ఎదురుగ.

గంటల పంచాంగం

స్వభాను నం॥ మాఘ శు॥ దశమి
1944 నం॥ ఫిబ్రవరి 3 గురువారం
సు॥ ద తె 5-13 కృత్తి ఉ 9-28 వర్జ్యం రా 1-41 ల 3-18 కు.
శు॥ ఏకాదశి ఫిబ్రవరి 4 శుక్రవారం
సు॥ ఏ తె 5-26 కు ఉ 9-48 వర్జ్యం మ 3-35 ల 5-14 కు.

ఆంధ్రపత్రిక

స్వభాను నం॥ మాఘ శు॥ దశమి
గురువారము

ఆంధ్రవిశ్వవిద్యాలయ వ్యవహారాలు

ఆంధ్రవిశ్వవిద్యాలయమున అధ్యాపకులగు శ్రీ మామిడిపూడి వేంకటరంగయ్యగారు విరమించుకొనుటను గురించి ఉపాధ్యక్షులగు లక్కరాజు సుబ్బారావుగారు మా ప్రతినిధికి దెలిపిన వివరములను గత ఆదివారమునాడు ప్రకటించియుంటిమి. శ్రీమామిడిపూడి వేంకటరంగయ్యగారు 55 వత్సరముల వయస్సగుటచే, నిబంధనల ప్రకారము విరమించుకొనవలసివచ్చెననియు, ఈ నిబంధనను సడలించుటకు సిండికేటు కధికారము లేదనియు, అదిగాక తమ ఉద్యోగకాలమును పొడుగించవలసిన దని వేంకటరంగయ్యగారింతవరకును కోరియుండలేదనియు ఉపాధ్యక్షులారా సందర్భమున దెలిపియుండిరి.

పై విధముగ సమాధాన మొసగుటలో వైసు ఛాన్సలరుగారు విశ్వవిద్యాలయ వైఖరిపట్ల ప్రజలలో వ్యాపించియున్న అసంతృప్తిని సరిగ నర్థమొనర్చుకొనినట్లు గనుపింపదు. ప్రజలిపుడాక్షేపించుచున్నది వైసు ఛాన్సలరుగా రుదహరించిన నిబంధనను గురించిగాదు. దాని నమలుజరుపుటయందు, విశ్వవిద్యాలయమువారవలంభించిన పద్ధతుల గురించియు, విద్యార్థులకు గల్గించిన కష్టముల గురించియు మాత్రమే వారిపుడాక్షేపించుచున్నారు. శ్రీ వేంకటరంగయ్యగారు పై నిబంధనక్రింద గత నెల మొదటివారమున విరమించుకొనవలసి యుండునను విషయము విశ్వవిద్యాలయాధికారుల కిదివరకే దెలిసియున్నది. వేంకటరంగయ్యగారి కావిధముగ ముందుగ నోటీసు గూడ నొసగియుండిరి. విద్యార్థుల పట్టపరీక్షలు, జనవరి మొదటివారమున కిక, రెండు మూడు నెలలుండును. విద్యార్థుల కివి మంచి చదువురోజులు. ఇట్టి సమయమున, ప్రధానాచార్యుడు మారినను విరమించుకొనినను, విద్యార్థుల కెంత చిక్కుగల్గునో విశ్వవిద్యాలయాధికారులు ఏమాత్రమైన ఆలోచించియుండిరా? ఆలోచించియున్నచో, వేంకటరంగయ్యగారిని అధమము పరీక్ష లగు వరకైన పనియందుండవలెనని గోరుట విశ్వవిద్యాలయాధికారుల విధిగాదా? ఈ విధిని నిర్వర్తించుటకు సిండికేటువారు గైకొనిన చర్య ఏమి?

పోనీ, శ్రీవేంకటరంగయ్యగారు విరమించుకొనుచున్నారు — సరే. విద్యార్థుల కత్యంతప్రధాన మగు నీ పరీక్షల తరుణమున వారికి 'దర్శి'కత్వము వహించుటకు, అధ్యాపకులను అనుభవజ్ఞులను అగు మరియొక అధ్యాపకుని నైన నియమించిరా? మరియొక అధ్యాపకుని కొరకు సిండికేటువారు ముందుగ నేల ప్రకటింపలేదు. అప్పు లగు మరియొకరి సేవల సకాలమున నేల సంపాదించియుండలేదు? మరియొకరు సిద్ధముగ లేనపుడు పరీక్షల ముగియువరకైన వేంకటరంగయ్యగారి సేవల నిలిపియుంచుటకు సిండికేటు వారు సకల ప్రయత్నముల నొనర్చియుండ సక్కరలేదా? "వేంకటరంగయ్యగారు మాకు దరఖాస్తు పెట్టుకొనలేదు" అనిచెప్పి, వున్నవారిని పోగొట్టుకొని, క్రొత్తవారిని నియమింపక- పరీక్షల ముందు విద్యార్థుల చిక్కుబెట్టుట, బాధ్యత నెరిగిన పనియేనా?

ఉద్యోగి వయస్సు 55 వత్సరములు దాటిన తరువాత పొడిగింపరాదని నిబంధనలలో స్పష్టంగా వుందని ఉపాధ్యక్షులుగా రన్నారు. ఈ నిబంధనలు సిండికేటు సృష్టించినవి. సృష్టించిన వారికి సవరించుటకు, మినహాయింపుల నొసగుటకు గూడ అధికారము గలదనుసది విశ్వవిద్యాలయాధికారులకు దెలియని విషయముగాదు. కనుక "సిండికేటు, నిబంధనల నతిక్రమింపజాలక పోయినదను" వాద మేమాత్రము నిలువదు. ఒకవేళ శ్రీ వేంకటరంగయ్యగారి ఉద్యోగకాలమును పొడుగించుటకు సెనెటు ఆమోదమవసరమని తలచినను గూడ— ఇది సెనేటు సమావేశము వరకు వేచియుండ వీలులేని అత్యవసర మగు విషయ మగుటచే—సిండికేటువారు ముందుగ చర్య గైకొని, దరిమిలాను సెనెటు ఆమోదము పొందవచ్చునుగదా? అవసరమును బట్టి చర్య గైకొని, సిమ్మట ఆమోదము నందుట సిండికేటునకు మొదటినుండియు సుపరిచిత మగు పద్ధతియే గదా! అదిగాక కొందర కిదివరకే ఈ నిబంధన నుండి మినహాయింపు నొసగితి మని ఉపాధ్యక్షులే ఒప్పుకొన్నారు. అట్టి మినహాయింపు ముందుగ వాగ్దాన మొనర్పబడెనా తరువాత నొసగబడెనా యను విషయము అప్రస్తుతము. అందుచే ప్రస్తుత సందర్భమున వేంకటరంగయ్యగారికి మినహాయింపు నొసగిన యెడల విశ్వవిద్యాలయాధికారుల "నీతి"కి భంగము గల్గునను భయమునకు అవకాశము లేదు. కనుక ఈ వ్యవహారమున విశ్వవిద్యాలయాధికారులు శుద్ధాంతఃకరణతోడను, విద్యార్థుల యెడల బాధ్యతా పరిజ్ఞానముతోడను వ్యవహరించిరని ప్రజలు భావింపవలె ననినయెడల, తమ వైఖరికి విశ్వవిద్యాలయాధికారులు ఇంతకంటె బలమగు కారణములు గన్పరుపవలసి యుందురు.

ఈ బిష్టులో గొప్ప విమానయాన కేంద్రం

స్థాపింప ప్రభుత్వ సంకల్పం

కొయిటో, ఫిబ్రవరి 1:—

బ్రహ్మాండమైన ఒక విమానయాన కేంద్రాన్ని నిర్మాణం చేయవలెనని ఈజిప్టు ప్రభుత్వం సంకల్పించినట్లు ఆర్థికశాఖామంత్రి సర్ అమీన్ ఉస్మాన్‌పాషా శుక్రవారం నాడు పార్లమెంటులో వెల్లడించెను.

7 కోట్ల పౌనులు అందుకై ఈజిప్టు వచ్చింపవలసిందిగ. బడ్జెటులో ఆ ముత్తాన్ని పార్లమెంటు ఆమోదించింది.

శ్రీమతి వసుమతి ఠాకూర్ విడుదల

నాగపూర్, ఫిబ్రవరి 1:

1942 ఆగస్టు అల్లరుల సందర్భమున నిర్బంధితులైన శ్రీమతి వసుమతి ఠాకూర్, శ్రీ మతి కుముదిని ఠాకూర్ గార్లను మే మరుగూ కలకత్తా జైలులు నుండి వదలి వేశారని యిక్కడ వార్త తెలిసినది. కారాగృహంలో శ్రీమతి శక్తాబాయి కోయి, శ్రీమతి మోతీతెబ్బన్ షిర్డా అను యిద్దరు స్త్రీలుమాత్రమే యింకా గుజరాతులో కారాగృహమున నున్నారు.

ప్రియమైన ధరలు: ప్రభుత్వ ఉపేక్ష

బెంగాలు అసెంబ్లీలో విరామ ప్రతిపాదనచర్చ

కలకత్తా, ఫిబ్రవరి 1:—

బెంగాలులో చాలాచోట్ల బియ్యం, ధాన్యం ధరలు అంతులేకుండా హెచ్చిపోతూన్నందువల్ల ఏర్పడిన దుస్థితిని గూర్చి చర్చించటానికి కాంగ్రెసు పార్టీ వారు తెచ్చిన విరామ ప్రతిపాదన ఇవాళ బెంగాలు అసెంబ్లీలో చర్చించారు.

కాంగ్రెసుపార్టీ చీఫ్ విప్ డా॥ నళినాక్షసన్యాల్ గారు విరామతీర్మానాన్ని ప్రతిపాదిస్తూ కలకత్తాలోని పరిమిత సంఖ్యగల కొందరు పెద్ద వర్తకులనే ఆమన్ పంటను ప్రోగుచేయుటకు ప్రధాన ఏజెంట్లుగ నియమింప బూనుకోవటంతో ఈ దురవస్థ ప్రారంభ మైనదని చెప్పారు.

సివిల్ సప్లయిల మంత్రి ప్రతిపాదన నెదిరిస్తూ ప్రతిపాదకులు లేనిభయాన్ని తెచ్చిపెడుతున్నారనీ, సంగతులు తెలిసినవా డెవడైనా చాలాచోట్ల ధరలు తగ్గుతున్నాయని (అల్లాగాండి-అని ప్రతిపక్షుల కేకలు) తెలుసుకోగలడనీ, ప్రజలను నిష్కారణంగా భీతావహులుగ చెయ్యటం కొందరి సంకల్పమనీ చాలామంది ఇప్పటి ధరలకు గూడా సరుకు కొనుక్కో లేకుండా నున్నారనీ, అది వేరే విషయమనీ అన్నారు.

ప్రతి పక్షవర్గం తరఫు మాట్లాడిన అరడజనుమంది సభ్యులు గూడా పంట వచ్చిన మొదటి రోజుల్లో ధరలు తగ్గుదలలో వున్నవనీ, ఇక ప్రభుత్వం తాలూకు మనుష్యులు వారి స్కీము నమలుపరచటం వచ్చేసరికి ధరలు లేచిపోయా యనీ చెప్పారు.

డా. శ్యాంప్రసాద్ ముఖర్జీగారు ప్రకృత ప్రభుత్వం కనికరించినా పెద్దమ్మవారు వదిలేట్టు కనిపించలేదనీ ఇందుకు రాష్ట్రప్రభుత్వంవారి చేతగానితనమే కారణ మనీ చెప్పారు.

ప్రభుత్వమంత్రి ప్రత్యుత్తరం

సివిల్ సప్లయిల మంత్రి సుహ్రావర్దీగారు చర్చకు సమాధానమిస్తూ అన్ని పక్షాలవారి సహకారం అన్నివిధాలా అవసరమైవున్న ఇట్టి సమయంలో దేశంలో గగ్గోలు పుట్టించటమే కొందరికనిగా తమకు కనిపిస్తోందన్నారు. లోటుప్రాంతాలకు తగినన్ని రవాణా సౌకర్యాలు లేకపోవటంవల్ల ఇబ్బందు లేర్పడినవనీ ధరలు తగ్గాలి తగ్గాలంటే యుద్ధపూర్వపుధరలు మళ్లీ రావనీ, వచ్చినా రాకుండాచేస్తామనీ చెప్పారు.

విరామతీర్మానం చర్చించిన మీదట సభను రేపటికి వాయిదా వేశారు.

గనుల వారి లాభాలు

హెచ్చులాభాలపన్నునుండి మినహాయింపబడును

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 1:—

గతమాసము నేను ఊహించియుండినట్లు, లోహములను త్రవ్వి పైకితీయువ్యాపారమునకు సంబంధించిన లాభాలను, లోహాలను హెచ్చుగా ఉత్పత్తిచేయుసందర్భమున కేంద్రప్రభుత్వంగాని, కేంద్రప్రభుత్వంద్వారాగాని యిచ్చుబోనసులను ప్రభుత్వంవారు హెచ్చులాభాలపన్నునుండి మినహాయించియున్నారు. ముఖ్యముగా నిది బొగ్గుపరిశ్రమకును, అభ్రకంపరిశ్రమకును వర్తించును. సగటున గత మూడుసంవత్సరముల ఉత్పత్తి నిబట్టి నిర్ణయింపబడు సరుకుకంటె హెచ్చుగా ఉత్పత్తియగు సరుకుకు ప్రభుత్వము వారు బొగ్గు, అభ్రకం గనుల యజమానులకు బోనసు లివ్వ యిప్పుడు నిశ్చయించియున్నారు. అభ్రకపు పరిశ్రమకు బోనసులను అమెరికా బ్రిటిషుప్రభుత్వమువార లాసంగెదరు. అదనంగా ఉత్పత్తిచేయు బొగ్గుకుగాను ఇండియాప్రభుత్వమువారు బోనసు లిచ్చెదరు. ఈమినహాయింపు ఒక్క హెచ్చులాభాలపన్నుకు మాత్రమే వర్తించుననియు, రాబడిపన్నుకు వర్తింపదనియు చెప్పుచున్నారు. అభ్రకముపరిశ్రమలో నష్టము భర్తీ యగుటమాత్రమే గాక 20 లక్షల రూపాయలు లాభము వచ్చునని ప్రభుత్వమువారు నమ్ముచున్నారు బొగ్గు విషయం వేరు. యుద్ధంలో జయము ఉత్తరోత్తర బొగ్గుపై నాధారపడి యుండును. బొగ్గుగనుల యజమానుల కిచ్చుబోనసులలో కొంతభాగమును బొగ్గుపై విధింపబడిన సెస్సుద్వారా రాబట్టెదరో లేదో యింకను తెలియదు. ఒక్క బొగ్గు పరిశ్రమకు మాత్రము ఇండియాప్రభుత్వమువారు ప్రత్యేకంగా ఒక మూడుపక్షముల కార్మికసభ నేర్పరచెద రని తెలియుచున్నది.

రిజర్వుబ్యాంకు సెంట్రల్‌బోర్డు సభ

రిజర్వుబ్యాంకు సెంట్రల్‌బోర్డు సభ యిచ్చట (న్యూ ఢిల్లీ) ఫిబ్రవరి 5 వ తేదీన జరుగును. రిజర్వుబ్యాంకు గవర్నరు సర్ చింతామణిగారు యిదివరకే పచ్చి ఆర్థికశాఖ సభ్యునితో చర్చించుచున్నారు.

సరోజినీదేవిపై ఆంక్ష

భారతశాసనసభలో విరామ తీర్మానము

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 1:—

బహిరంగసభలలోను, ఊరేగింపులలోను ప్లాన్లూనరాదనియు, దేశమునందలి ఏ పత్రికలకు సందేశము పంపరాదనియు శ్రీమతి సరోజినీనాయుడుగారిపై ఇండియా ప్రభుత్వమువారు జారీచేసిన ఉత్తరువును చర్చించుటకు భారతశాసనసభలో నొక విరామ తీర్మానము ప్రతిపాదింప సదరుసభ డిప్యూటీ ప్రెసిడెంటను శ్రీ ఏ. సి. దత్తాగారు నోటీసిచ్చియున్నారు.

రాబోవువారం ప్రారంభమగు భారతశాసనసభ సమావేశములో చర్చించుటకు నోటీసిచ్చిన తీర్మానములలో నిది ఏడవది.

పత్రికలకు ఉత్తరువు

ప్రత్యేక ప్రెసు అడ్వయిజరు అనుమతించిన గాని హిందూస్థాన్ టైమ్సు, నేషనల్ కాల్ పత్రికలు గాంధిమహాత్ముని ప్రకటనలను, గాంధీగారి కాగోపింపబడిన ప్రకటనలను, కాంగ్రెసు కమిటీల సభ్యుల ప్రకటనలను ప్రచురింపరాదని ప్రభుత్వమువారు గావించిన ఉత్తరువును చర్చించుటకు మరియొక విరామతీర్మానమును ప్రతిపాదింప సర్దార్ మంగళసింగుగారు నోటీసిచ్చియున్నారు.

లేమనింగును కొంతవరకు అమలు పరుచుటవల్ల పాట్నా, భాగల్‌పూరు మార్కెట్లనుండి బియ్యము అదృశ్యమైన విషయమును చర్చించుటకు ఒక విరామ తీర్మానమును ప్రతిపాదింప కైలాస్ బిహారీలాల్ గారు నోటీసిచ్చియున్నారు.

తీర్మాన నిరాకరణము

అధికారులకును, అనధికారులకును బిరుదులొసంగునాచారమును రద్దుచేయు విషయమై సర్దార్ మంగళసింగుగారు ప్రతిపాదింపదలచిన తీర్మానమును గవర్నరు జనరలు నిరాకరించెనని తెలియుచున్నది. ఈ తీర్మానమునకు బాలటులో, రెండవ పట్టికయందు ప్రథమస్థానము లభించియుండెను. ఈతీర్మానమును సభలో చర్చించుటకు అధ్యక్షుడుగూడ అనుమతించియుండెను.

అధికలాభాలను నిరోధించు ప్రయత్నం

ఆర్డినెన్సు సవరణ

న్యూఢిల్లీ, జనవరి 31:—

అధికలాభములను, స్పెక్యులేషను వ్యాపారమును నిరోధించు ఆర్డినెన్సును సవరించి, దానిని స్వయంసమృద్ధ మైనదానినిగా చేయదలచుచున్నారని తెలియుచున్నది. నేరస్థులను వెంటవెంటనే విచారించుటకును, లోకువర్తకులుగాని, చిల్లరవ్యాపారస్థులుగాని డెచ్చుకొను హెచ్చుధరను వాపసు చేయుటకును, సవరణలలో యేర్పాట్లుండును. లోకువర్తకుల కొకధర, చిల్లరవర్తకుల కొకధర నిర్ణయించియు, యుద్ధపూర్వప్రమాణము ననుసరించి టోకువర్తకులు చిల్లరవ్యాపారస్థులకు కమిషను మున్నగువానిని వాపసుచేయుటకు యేర్పాట్లు చేసియు, యిప్పటికంటె న్యాయంగా వర్తకులందరికి సరుకులు లభించునట్లు చూచెదరు.

100 కి 20 వంతులు లాభాలు పుచ్చుకొను ఆచారమును శాస్త్రసమ్మతము గావించుటకై ఆర్డినెన్సునందలి 6 వ సెక్షను సవరింపబడుచున్నది. 100 కి 20 వంతులకంటె యెక్కువలాభముల నట్టిపెట్టుకొను ఆచారము యుద్ధపూర్వ ముండినయెడలను, సివిలు సప్లయిల కంట్రోలరు జనరలు అనుమతి పొందియున్నయెడలను 100 కి 20 వంతుల కంటె యెక్కువలాభము పుచ్చుకొన నిస్తరు. సాధారణముగా కుటుంబముల కవసరమగు కోడిగ్రుడ్లు మున్నగు వస్తువుల అమ్మకమునకుగూడ ఆర్డినెన్సు వర్తించునట్లు చేసెదరు. ఆర్డినెన్సు నందలి పదములను తమకుగూడ వర్తింపజేయవలెనని సంస్థానములవారు కోరినట్లును, ఆర్డినెన్సును అమలు చేయుటకు రాష్ట్రీయప్రభుత్వము లిదివరకే సలహాసంఘములను ఏర్పరచినట్లును తెలియుచున్నది.

వస్తువులను వినియోగించువారి సలహాసంఘము

వస్తువుల నుపయోగించువారి కేంద్రసలహాసంఘము నొకదాని నేర్పరుచుటయై అధికారులు శ్రద్ధతో విచారింపుచున్నారని తెలియుచున్నది. మూడునెలలపాటు ఆర్డినెన్సును అమలుచేయుటవల్ల ఢిల్లీ, బొంబాయి, కరాచీ, లాహోరులలో ధరలు చాలవరకు తగ్గెననియు, లక్నో, నాగపూరు, కలకత్తాలలో ధరలు కొంచెము తగ్గెననియు తెలియుచున్నది. ద. భారతదేశములోను, ముఖ్యముగా చెన్నపురియందును ఆర్డినెన్సువల్ల నెట్టి ప్రయోజనము కలుగలేదు. ఆర్డినెన్సును నిష్కర్షగా అమలుచేయవలెనని రాష్ట్రీయప్రభుత్వములను ప్రోత్సహించుటకు తనిఖీదారులు నియమింపబడుచున్నారు.

స్పెయిను - జర్మనీ తెగతెంపుల మాట

లండన్‌లో ధ్రువపడలేదు

లండన్, ఫిబ్రవరి 1:

స్పెయిను అక్షరాజ్యాలతో తెగతెంపులు చేసుకుంటుందని దక్షిణ అమెరికా నుండి చెల్వడినవార్తలను లండనులో ఎవరూ విశ్వసించడంలేదు. ఇంకా కొంతకాలం వరకు స్పెయిన్ అట్టి చర్యకు గడంగ వలసిన అవసరం ఏమీ వారికి గోచరం కావడంలేదు. మరి ఈ వార్తలకు మూలాధారమేమిటో తెలియడంలేదు.

స్పెయిన్‌లో చమురువాడకం తగ్గింపు

లండను, ఫిబ్రవరి 1:—

శకటములకు, యంత్రములకు కావలసిన చమురుల వాడకాన్ని ప్రజలు తగ్గింపుచేసే ప్రయత్నం జరుగుచున్నదని స్పెయిన్ రేడియోలో ప్రకటించారు.

రూజువెల్టు ప్రకటన

1-వ పేజీ తరువాయి

జరుపుచున్న అత్యాచారములగూర్చి వ్యాపించిన వార్తలు అందరికి విషాదము విస్మయము కలుగజేసినవి. ఇంకను సజీవముగ నున్న ఖైదీలను ఆందోళన కలుగునను భయముతో యింతకాలము పూర్తి వివరములను ప్రకటించుటకు బ్రిటను అమెరికా అధికారులు వెనుదీయుచుండిరి. ఈ అత్యాచారములకు సంబంధించిన అన్ని వివరములను బహిరంగముగ ప్రకటించిన మరికొంత మంది యుద్ధఖైదీలను జపానువారు చంపుదురేమో యని భయపడుచుంటిమి. కాని నిర్బంధము నందున్న ఖైదీలకు ఆహారముగాని తదితర వస్తువులుగాని అందజేయుట కేవలము అసాధ్యమని యిప్పుడు స్పష్టమైనది.

ఈదురంతములను అంతమొందించుటకై ఎంత త్వరితముగ చర్యతీసికొనుటకు వీలగునో అంతత్వరితముగ చర్య తీసికొనబడును. యుద్ధానంతరం ఈ దురంతములు జరిపిన వ్యక్తులను చెరకిపట్టి శిక్షించుట తప్పక జరుగునని ప్రకటించుచున్నాను.

మార్షలు దీవులు

మార్షలుదీవులలో యుద్ధచర్యలను గురించి మాట్లాడుచు మార్షలుదీవులపై దాడి అనుకొనినవిధముగ సాగుచున్నదనియు, సమగ్రమైన నాకాదళంతో దాడి ప్రారంభింపబడెననియు, శత్రువుల ప్రతిఘటన అధికముగ నున్నదనియు, పరిస్థితులన్నియు మనకు అనుకూలముగ నున్నవని పరాకుతో నుండరాదని రూజ్‌వెల్టుగారు హెచ్చరిక తెలిపిరి.

ఇటలీ రాజు

ఇటలీరాజు విక్టరు ఎమాన్యయలు గారి రాజ్య పరిత్యాగమువిషయమై ప్రశ్నింపగ రూజ్‌వెల్టు గారిట్లు చెప్పిరి:—ఇటలీ ప్రజలకు ఇష్టమున్న విక్టరు ఎమాన్యయలు రాజుగ నుండును. లేకున్న తొలగిపోవును. ఇటలీభవిష్యత్తును ఇటలీప్రజలే నిర్ణయించుకొనవలెనని అమెరికా ప్రభుత్వమువారి ఉద్దేశము.

ఇండియాలో అమెరికాసేనలు

రూజ్‌వెల్టుగారు మునించుచూ "భారతదేశంలోగాని, ఆసియాలో మరేదేశంలోగాని అమెరికాసేనలు ప్రవేశించడాన్ని ఆ దేశీయు లెవరూ అపార్థం చేసుకుంటారని అనుకోను." అని నుడివిరి. "జపానును నిర్మూలం చేయలేకపోతే, మన మెవరం, మన కిష్టమున్న స్వాతంత్ర్యాన్ని గాని, నూతనంగా లభించు స్వాతంత్ర్యాన్ని గాని, హాయిగా అనుభవించడం అసాధ్యం. కనుక, జపాను పరాజయం కోరేవారు అమెరికను సేనలు అచటనున్నంత కష్టం చెప్పరు."

శాస్త్రిగారి అభిప్రాయం

1-వ పేజీ తరువాయి

శత్రువో నున్నాడనే, అని పరిపాలనాధికారక చర్యలు చేయుటానికి నోచో లేదా ప్రాంతీయవర్గాల నేర్పరచి తమ చేతిక్రింద నుంచుకున్నా, తిరిగి ఉపద్రవం కలుగకమానదని నా యుద్దేశము. ప్రపంచవ్యవహారాలు ఇకముందు ఒకటి రెండు రాజ్యాలచేతగాక, అన్నిదేశాల ప్రతినిధులుగల గ్రాండుకౌన్సిలునిర్వహణముక్రింద నుండవలెను. ఎవ్వరిని వదనకపెట్టరాదు. మానవకోటిలో ఎక్కువభాగమును తమపై పరిపాలనాధికారం తమ అదృష్టము దేశీకటి రెండుమూడురాజ్యాలచేతుల్లోనో ప్రపంచపు భారం కలిగించుట మంచిది కాదు.

ప్రస్తుతధోరణిబట్టి చూస్తే యిందుకు అమెరికాగాని ఇంగ్లాండుగాని, చివరకు రష్యాగాని అంగీకరించేట్టట్లు లేదు. అయినను యుద్ధానంతర శాంతిసభప ప్రతిజ్ఞాయుత్తమోత్తములను, విశాల భావంగలవారిని స్వజాతియందెక్కువ అభిమానులనుపంపాలి. అట్టిసభకు యుద్ధప్రియులు యుద్ధంలో గెలిచిన దేశపు ప్రతినిధులు రాకుండా చేయలేకనుక ప్రవృత్తి గలవారినిగూడ ఎక్కువ మందిని పంపాలి."

అని శ్రీనివాసశాస్త్రిగారు నుడివిరి. ఎ. రంగనాథమొదల్యారు వందనములర్పించుటతో సభ ముగిసెను.

భీమాచట్టంక్రింద నేరం

ఫెడరల్ కోర్టులో దరఖాస్తు విచారణ

న్యూఢిల్లీ, జనవరి 31:—

భీమాచట్టంక్రింద నేరంచేసినవారిపై ప్రాసిక్యూషను చేసే సందర్భంలో 107 సెక్షను చట్టంలో అడ్వొకేట్‌జనరల్ కిచ్చిన అధికారాలనుగూర్చి సవాలు చేస్తూ ఫెడరల్ కోర్టులో ఒక దరఖాస్తు వచ్చింది.

దివాలాతీసిన ఆల్ ఇండియా యునైటెడ్ భీమాకంపెనీ మేనేజింగు ఏజంట్లు ముగ్గురు కొంగరిపోర్టులు కొంగ అక్కౌంటు వ్రాసినారని లవ్వో సిటీమేజస్ట్రేటు ఆరు నెలలు కఠినశిక్షయు, 500 రూపాయలు జరిమానాను విధించారు. హైకోర్టులో శిక్ష భాయపడింది. డా. కట్జూగారు శిక్ష అన్యాయమనీ అడ్వొకేట్ జనరల్ కేసుకు శాంక్షను ఇచ్చినట్లు ఋజువుకాలేదనీ అందువల్ల కోర్టువారికి జ్యూరిస్‌డిక్షను లేదనీ సదరు విచారణను రద్దుచెయ్యవలసిందనీ, పునర్విచారణకు వుత్తర్వు చెయ్యవలసిందనీ కోరారు.

సన్ థియేటరు

సన్ థియేటరుయొక్క 3-వ వార్షికోత్సవము ది 31-1-44 న థియేటరు ఆవరణలో సర్ ఏ. పి. పాత్రోగారి అధ్యక్షతను జరిగెను. అధ్యక్షులు సన్ థియేటరు దినదినాభివృద్ధిపొందుచున్నదనియు, పురజనులకు సర్వసౌకర్యములతో చక్కని చిత్రముల నిచ్చుచుండుటయేగాక మేయర్సు ఫ్లడ్ రిలీఫ్ ఫండునకు ఇటీవల రు 8,011 ల మొత్తము ఇచ్చెననియు, యుద్ధనిధులు వసూలుకు కూడ తోడ్పడుచున్నదనియు తెల్పెను. థియేటరుప్రొప్రయిటరు రు 1,000 ల పర్సు ఇవ్వగా అధ్యక్షులు ఆ మొత్తమును థియేటరు ఉద్యోగులకు బోనసుగా పంచిపెట్ట మానేజరు కిచ్చిరి. అనంతరం అభిమానులకుగాను హరిశ్చంద్ర చిత్రము ప్రదర్శింపబడెను.

నోటీసు

బెంగాల్ నాగపూర్ రైల్వే

ఇండియన్ రైల్వేస్ ఆక్టు 77, 140 సెక్షనుల క్రింద క్లెయిములను గురించి నోటీసు.

ఇందుమూలముగా యెల్లరకును తెలియజేయున దేమనగా, జంతువులుగాని, వస్తువులుగాని, పోయినందుకుగాని, నష్టమైనందుకుగాని, అధికపుఖర్చుల వాపసుకుగాని, ఇంకను తదితర క్లెయిములకు బెంగాల్ నాగపూర్ రైల్వే, కలకత్తా, ఏజంటు అండ్ జనరల్ మానేజరుకు వ్రాసికొనుటకు బదులు ఈక్రింద తెల్పిన అధికారికి వ్రాసికొనవలెను.

ది క్లెయిమ్స్ ఆఫీసర్,
బి. యన్. రైల్వే,
నెం. 1, రాయల్ ఎక్ఛేంజ్‌ప్లేస్, కలకత్తా.

పైదినమున జారీచేసిన ఏ నోటీసుగాని ఇండియన్ రైల్వేస్ ఆక్టు 77, 140 సెక్షనుల క్రింద బి. యన్. రైల్వే పరిపాలకవర్గము యీద జారీచేసిన నోటీసుకు సమముగ భావింపబడును.

డబ్ల్యు. ఆర్. భిడ్జెర్డ్లు,
ఏజంట్ అండ్ జనరల్ మానేజరు.

DIAMOND READY DYERS
Dye your clothes at home at cheap cost in fast and shining colours of Blue Pink Salmon Green Red Yellow Lavender Chocolate Violet and black. Any 16 cakes by V. P. of Rs. four only.
DIAMOND SOAP Co., Bombay4.

**ప్రేమ ల

సమావేశాలు

విద్యార్థిసంఘాల వర్కర్లసమావేశం

ఆంధ్రరాష్ట్ర విద్యార్థి సంఘాల వర్కర్ల సమావేశం ఫిబ్రవరి 6 వ తేదీ నిడుబ్రోలు రామానీడు విద్యాలయంలో జరుగునని కన్వీనర్ చక్రధరరావుగారు వ్రాస్తున్నారు.

గుంటూరు జిల్లా విద్యార్థి ఫెడరేషన్

గుంటూరు జిల్లా విద్యార్థి ఫెడరేషన్ 7 వ మహాసభ, ఫిబ్రవరి 12, 13 తేదీలందు, బాపట్లలో తమ్మారెడ్డి సత్యనారాయణగారి అధ్యక్షతను జరుగును. అని కార్యదర్శి గోపాలరావుగారు వ్రాయుచున్నారు.

ఆంధ్రరాష్ట్రప్రెస్ పనివారలసంఘం

ప్రెస్‌సంఘమహాసభ ఫిబ్రవరి 13, 14 తేదీలలో సి. వి. కె. రావుగారి అధ్యక్షతను బెజవాడలో జరుగుతుంది. టి. పోతరాజుగారు ప్రారంభోత్సవం జరుపుతారు అని కార్యదర్శిగారు వ్రాయుచున్నారు.

ఆంధ్రరాష్ట్రయువజనసంఘ వర్కర్లసభ

ఫిబ్రవరి 6 వ తేదీన నిడుబ్రోలులో జరుగుతుందని కన్వీనర్ ఎ. కె. రావుగారు వ్రాస్తున్నారు.

నూతనజిల్లా రైతుసంఘసభ్యుల సమావేశం

ఫిబ్రవరి 5 వ తేదీ మధ్యాహ్నం గం 12 లకు తాడేపల్లిగూడెం తాలూకా గణపవరం గ్రామ సత్రమునందు, పశ్చిమగోదావరిజిల్లా రైతుసంఘ నూతన సభ్యుల సమావేశము జరుగును అని అధ్యక్షులు పేటేటి వెంకటరత్నంగారు వ్రాస్తున్నారు.

బొగ్గుగనుల కార్మిక రక్షణ ఆర్డినెన్సు

న్యూఢిల్లీ, జనవరి 31:— బొగ్గుగనుల కార్మికుల యోగక్షేమములను కాపాడుటకు ప్రభుత్వం వారొక ఆర్డినెన్సు యీదినం జారీచేసియున్నారు. గనులనుండి రవాణా అయే బొగ్గుమీద ప్రతిటన్నుకు ఒక అణాకు తగ్గకుండా 4 అణాలకు మించకుండా కేంద్రప్రభుత్వం సెస్సును విధించి, ఆనిధిని బొగ్గుగనుల కార్మికుల యోగక్షేమానికై వాడదలచియున్నదని ఈ ఆర్డినెన్సు తెలుపుచున్నది.

తుపాను బాధితులకు సహాయం

విశాఖపట్నం, జనవరి 31: శ్రీకాకుళం తుపాను బాధితుల సహాయార్థం స్థానిక రోటరీ క్లబువారు నంచభూషాయిల్ విరాళమును శ్రీకాకుళం సబ్‌కలెక్టరు గారికి పంపిరి.

శ్రీకాకుళం, జనవరి 30:— తుపాను బాధితుల సహాయానికి ధనమును పోగుచేయుటకు శ్రీ డి. వి. సుబ్బారావుగారి సమాజము వారిచే, అనకాపల్లి, విశాఖపట్నం, విజయనగరం, పార్వతీపురం, శ్రీకాకుళం పట్టణములలో బెనిఫిట్ నాటక ప్రదర్శనముల నేర్పాటు చేయుటకు సహాయ సంఘంవారు తీర్మానించి, అందు కవసరమగు కార్య తీసుకొనుటకు ఒక ఉపసంఘాన్ని నియమించినారు.

జంషడ్పూరులో నాటకప్రదర్శనం

జనవరి 23 సాయంత్రము జంషడ్పూరు ఆంధ్ర నాటక సాహిత్య సంఘమువారు, విశాఖపట్టణము, గంజాముజిల్లాలలో యిటీవల గాలిమానవల్ల జరిగిననష్టమును నివారించుటకై, వారిస్వంత హోలులో విశ్వనాథకవిరాజుగారి, "వంగాటకము", కృష్ణశాస్త్రిగారి, "అభ్యాయి" భమిడిపాటివారి యెప్పుడు యింతే! అనే నాటికలను ప్రదర్శించిరి.

తెలితరవిధముల గూడా యీనిధికి వసూళ్లు జరుగుచున్నవి.

వివాహాలు

శ్రీకాకుళం, జనవరి 31: స్థానిక వకీలు మంగు వెంకటరంగనాథంగారి తృతీయకుమారుడు వేంకటేశ్వర్లుకు న్నూ, న్యాయపతి బాలకృష్ణమూర్తిగారి పెద్దమ్మాయి తాయారమ్మకును ఇచట మొన్నటి పుదయం వివాహం జరిగింది.

స్థానిక పబ్లిక్ ప్రాసిక్యూటర్ పుల్లెల నేతురామయ్య పంతులుగారి జ్యేష్ఠపుత్రుడు వెంకట్రమణయ్య (అడ్వొకేటు) గారికిన్నీ తుంగ తంపర యజ్ఞేశ్వరశాస్త్రిగారి పెద్దమ్మాయికినీ వివాహము మొన్న జరిగినది.

వాలాజాపేట, ఫిబ్రవరి 1:—పగడాల చిన్నస్వామినాయుడుగారి కొమార్డు సూర్యప్రకాశంగారికిన్నీ, వట్టమండి రామస్వామినాయుడుగారి కుమార్తె దొరమ్మగారికిన్ని 30 వ తేది వివాహం జరిగింది. ఉద్యోగులు పురప్రముఖులు చాలామంది కల్యాణమహోత్సవమునకు వచ్చిరి.

గుమాస్తాలు, స్టోరుకీపర్ల ఉద్యోగములు

ఆవడి, విశాఖపట్టణములందు, ఇంజనీర్ స్టోర్సు డిపోలలో దిగువ తెలిపిన గ్రేడుల జీతములపై తాత్కాలిక ఉద్యోగములందు పనిచేయుటకు దరఖాస్తులు కోరబడుచున్నవి.

			జీతములు కనిష్ఠము	గరిష్ఠము
యెలెక్ట్రికల్ మరియు మెకానికల్ సూపరింటెండెంటులు			రు. 90/-	రు. 250/-
ఫర్నీచరు, స్టోరుల సూపర్‌వైజర్లు	...	...	,, 60/-	,, 175/-
స్టోర్‌కీపర్లు అప్పర్ డివిజన్	...	...	,, 70/-	,, 120/-
,, లోయర్ డివిజన్	...	...	,, 45/-	,, 85/-
గుమాస్తాలు అప్పర్ డివిజన్	...	...	,, 95/-	,, 300/-
,, లోయర్ డివిజన్	...	...	,, 45/-	,, 100/-

పైన తెలిపిన జీతములేట్లు యింక్రిమెంట్లు కలిగినవి కావు. ఉద్యోగములకు పింఛనులు లేవు. వ్యక్తుల జీతములు యోగ్యతల ననుసరించి పైన తెలిపినట్లే పరిమితిలో నిర్ణయింపబడి, వారియొక్క శక్తిసామర్థ్యములనుబట్టి దరిమిలా అప్పుడప్పుడు హెచ్చింపబడును.

అంగీకరింపబడిన అభ్యర్థులు మొదట నూరుమాసములకు మించని ట్రెయినింగు కొరకు, బొంబాయిలోగాని, ఆవడిలోగాని, విశాఖపట్టణములోగాని యింజనీర్ స్టోర్సుడిపోలలో ఉద్యోగము లొసంగబడుదురు.

అభ్యర్థులు తమ దరఖాస్తులను, యోగ్యతాపత్రముల నకళ్లతో స్వదస్తూరిలో మొదట దిగువ అడ్రసుకు పంపవలెను.

S. O. R. E. II (LIAISON) MADRAS
Parry's Old Buildings, 1 Line Beach, Madras.

సదరు దరఖాస్తులు 1944 ఫిబ్రవరి 14 వ తేదీకి మించకుండ పంపవలెను.

అట్టి దరఖాస్తులనుండి కెలెక్షను చేయబడి, అభ్యర్థులు మద్రాసులోగాని, విశాఖపట్టణములోగాని ఒక నిర్ణీతమగు తేదీన సందర్శనమునకు పిలువబడుదురు.

అభ్యర్థులు, తమ దరఖాస్తుచేసిన ఉద్యోగము పేరు, దిగువ వివరములను తెలియపరచవలెను.

(ఎ) పేరు, అడ్రసు.
(బి) వయస్సు.
(సి) విద్యార్హతతర యోగ్యతలు.

1. యెలెక్ట్రికల్ మరియు మెకానికల్ యింజనీరింగు సూపరింటెండెంటుల ఉద్యోగములకు, అభ్యర్థులు, స్వయముగా వర్కుషాపు అనుభవము కలిగియుండి, యెలెక్ట్రికల్ మరియు మెకానికల్ స్టోరులను గుర్తుపట్ట జాలియుండవలెను. ఇంజనీరింగులో యూనివర్సిటీ డిగ్రీ పొందియుండుట మంచిది. అయితే విధిగా డిగ్రీని పొందియుండవలసిన అవసరము లేదు.
2. ఫర్నీచరు, స్టోరుల సూపర్‌వైజరులు, స్టోర్‌కీపర్లు, గుమాస్తాల ఉద్యోగములకు, ఎస్. ఎస్. ఎల్. సి. యోగ్యతగాని, లేదా దానికి సమానమైన స్వానుభవము గాని కలిగియుండవలెను.

(సి) బోగస అనుభవము.

(యి) ప్రస్తుతపు ఉద్యోగము: గవర్నమెంటులోగాని, యుద్ధకృషి చేయుచున్న సంస్థలోగాని యిదివరకే పనిచేయుచున్న యెడల, పైన తెలిపిన యుద్యోగములలో ఒకదానికి దరఖాస్తుచేయుటకు అనుమతిని యోధంసుచు వ్రాసిన ప్రస్తుతపు యజమానినుండి ఒరికినల్ ఉత్తరము.

C. C. R. REYNOLDS, MAJOR I. E.
S. O. R. E. II (L) Madras.

'రాష్ట్రవార్తలు'

మా విలేఖరుల వద్దనుండి

తిరుపతి

ఫిబ్రవరి 1: స్వాతంత్ర్యదినమున అరెస్టు కాబడిన కమ్యూనిస్టులు నల్గురూ నిన్న విడుదల చేయబడిరి.

ఏలూరు

జనవరి 31: స్థానిక సహకార సంఘం బ్యాంకువారు పదవతితీపిళ్లో ఒకశాఖను ఏర్పాటుచేసినారు. రావాబహదూర్ మోతే రంగరాజుగారు ప్రారంభోత్సవం చేసినారు.

కర్నూలు

ఫిబ్రవరి 1:— కర్నూలు జిల్లాలో జొన్నలు చాలాతక్కి పోయినందున జిల్లాకు దాదాపు 30 వేల బస్తాలధరకు సప్లయి చేయవలెనని రాష్ట్రీయప్రభుత్వమును స్థానిక అధికారులు కోరియున్నారు.

కాకినాడ

జనవరి 31: శ్రీ టి. ఎస్. స్వామినాథన్, ఐ. సి. ఎస్. గారిని ఈ రోజు ఉదయమున కాకినాడ సబుజెయిలునుంచి జామీనుపై విడిచిపెట్టిరి. స్వామినాథన్ గారు రాజమండ్రి వెళ్ళిరి.

శ్రీకాకుళం

ఫిబ్రవరి 1: తుపాను వలన పంటలు పూర్తిగా పోవుటచే ఇచట ఆహారపదార్థముల ధరలు విపరీతముగా పెరిగినవి. కాయగూరల ధరలు తుపానుకుపూర్వం ఉన్నవాటికి నాల్గురెట్లు పెరిగినవి. చొప్పగడ్డి కట్టలుసైతం పెరిగినవి.

పోతునూరు

జనవరి 31: కొమ్మారెడ్డి సత్యనారాయణ వరప్రసాదరావుగారిచే నెలకొల్పబడిన ఖాదీ ఉత్పత్తి నిలయ ప్రారంభోత్సవమును గత గురువారం శ్రీమతి వల్లభనేని పీతామహలక్ష్మమ్మగారు జరిపినారు. శ్రీమతి మాల్వూరి చక్కమ్మగారు అధ్యక్షత వహించిరి.

రాజమహేంద్రవరము

జనవరి 31: శ్రీ రామకృష్ణ సేవాసమితి వారియాజమాన్యమున, నిన్న సాయంకాలము సమితి ఆవరణలో, విజయనగరము వాస్తవ్యులగు శ్రీ ఆకెళ్ల సత్యనారాయణ ఎం. ఏ. గారు రాజయోగమును గురించి ఉపన్యసించిరి.

హిందూపురం

ఫిబ్రవరి 1: స్థానిక కోఆపరేటివ్ స్టోర్సు కేంద్రడిపో వెనుగొండ సబ్ కలెక్టర్ ఎ. యస్. నాయక్‌గారు నిన్న సాయంకాలం వక్కలపేటలో ప్రారంభించిరి. ప్రారంభోత్సవానంతరం స్టోర్సు డైరెక్టర్లు సబ్ కలెక్టర్‌గారికి జేనీటివిం దొసగిరి.

విశాఖపట్నం

జనవరి 30: మొన్న స్థానిక వర్తక ప్రముఖ లందరూ సమావేశమై ప్రస్తుతపరిస్థితులలో కార్యక్షులన్నీ సంక్షేభావంతో చేయు టవసరమని గుర్తించి "విశాఖపట్నం వర్తకుల సంఘము" స్థాపించిరి. తొట్లూరు శేషగిరిరావుగారు అధ్యక్షులుగానూ మద్దివెంకట్రామయ్యగారు ఉపాధ్యక్షులుగానూ, కె. జానకిరామయ్య, యం. శ్రీరాములుగార్లు కార్యదర్శులుగాను ఎన్నుకొనబడిరి.

చీరాల

జనవరి 31: గత 27 వ తేదీతో ఇచట అన్నివస్త్రములపాపులు పెప్పుపైలు అధికారులు రెనిఫేచేసి ముద్రవేయబడని గుడ్డలకు సీలువేయుపని పూర్తిచేసిరి. నాటి వరకు లేలిన లెక్కలప్రకారం 72 వస్త్రముల దుకాణములలో 3 లక్షల 87 వేల 110 గజముల గుడ్డయున్నూ, 2 నూలు దుకాణములలో 400 రతుల నూలున్నూ ముద్రవేయబడక యున్నట్లు తెలియుచున్నది.

గుంటూరు

జనవరి 31: బార్జిపురమందిరమున జిల్లా కలెక్టరు టి. భాస్కరరావు నాయుడుగారి అధ్యక్షతను జరిగిన సభలో కెప్టెన్ హార్వేగారు "గ్రామ సంరక్షణ విధానము"ను గురించి ఉపన్యసించిరి. అందుకు పూర్వం పిల్లల ఆటలలో పోటీలు జరిగినవి. భాస్కరరావునాయుడుపతి పోటీలలో గెలుపొందినవారికి బహుమతుల నొసగినారు. మద్రాసు రాష్ట్రీయ జాతీయ యుద్ధరంగం ఆర్గనైజరు హార్వేగారు పైస్కీముపై ప్రారంభించుచు ప్రజలకు జాతీయ సమరాంగణము చేయు పనులను వివరించుచూ, ప్రతి భారతీయుడును, ఏ మతానికి చెందినా, ఏ పక్షానికి చెందినప్పటికి యుద్ధరంగములో చేరవచ్చునని చెప్పిరి.

గుంటూరు పట్టణ మెడికల్ సంఘం వారు మొన్న సమావేశమై, ఇండియా ప్రభుత్వం వారి చే ఆమోదింపబడిన "మందుల కంట్రోలు" ఉత్తరువు డాక్టర్లకు వర్తింపచేయరాదని ఇండియాప్రభుత్వమును కోరుచూ తీర్మానించారు.

తిరుపతి పురపాలక సంఘసభలో గలభా

ఫిబ్రవరి 1: నిన్నటిదినము తిరుపతి పురపాలకసంఘ సాధారణ సమావేశము అజండాలోని కొన్ని విషయములను తీర్మానించిన పిమ్మట తిరుపతి త్యాగరాజ ఉత్సవ సంఘమునకు రూ 300/- విరాళమిచ్చి ఆ సంఘముచేయు సేవను మెచ్చుకొని తీర్మానించిన మీద సభ్యు లిరువురు ఒకరి కొకరు ఖండించి మాట్లాడిరి. అందుచే సమావేశము అజండాలోని మిగతవిషయమును చర్చింపకయే పూర్తిచేయవలసివచ్చింది.

29 వ తేదీ జరిగిన అవసర సమావేశములో రోడ్లకు లైటింగ్‌ను ఒప్పుకొనిరి. కడచిన సమావేశములో లైటింగ్లను నిరాకరించి కొత్త లైటింగ్లు పెలుపించుటకు ప్రభుత్వ అనుమతి కోరిరి. కాని ఈ తీర్మానము లెండరు ఒప్పుకొనిరి.

అనంతపురం మునిసిపల్ కౌన్సిలు

ఖాలీస్థలములపై పన్ను విధింపుట

ఫిబ్రవరి 1: అనంతపురం మునిసిపల్ కౌన్సిలు అవసర సమావేశము చేర్మన్‌గారి అధ్యక్షతను నిన్న సాయంకాలం సమావేశమై ఇదివరలో మునిసిపల్ ఏరియాలోనుండు ఖాలీస్థలములపై పన్ను విధించుటకు తీర్మానించినందుపై నోటు పేయర్ల ఆక్షేపణలు వచ్చియుండగా వాటిని చర్చించి నూరు రూపాయలు వెలగల ఖాలీస్థలముపై అర్థసంవత్సరమునకు నాలుగణాలపన్ను విధించుటకు ఖాయపరచుచు తీర్మానించిరి.

ప్రజావసరాలు

కిరసనాయిలు, కట్టెలు కొరత

తిరుపతి: ఇచట కిరసనాయిలు దొరకుట చాలా ఇబ్బందిగావుంది. ఫిబ్రవరి మొదటివారంనుంచీ రేషనింగ్ అమలు జరుపుటకు అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు.

నిడదవోలు: కిరసనాయిలు కొరకు ప్రజలు చాలా ఇబ్బందిపడుచున్నారు. చాలామంది అసలుదీపాలే లేక కాలక్షేపం చేయవలసివచ్చింది. వర్తకులవద్దనున్న కోటాకంటే ప్రజలకిచ్చిన రేషన్ మొత్తం ఎక్కువగా వుందనీ, ప్రజావసరాలకు తగ్గంతసరుకు లేదనీ తెలియుచున్నది.

కర్నూలులో కట్టెలులేవు

జనవరి 30: గత వారం రోజులుగా కట్టెలు దొరుకుట దుర్లభంగా వుంటున్నది. పట్టణంలో సుమారు 50 డిపోలున్నప్పటికి కట్టెలు దొరుకుటలేదు. బొగ్గులూ మాయమైనవి. బస్తాకు ఆరు, ఏడు రూపాయలు పెట్టి కొందరు తెచ్చుకోగల్గుచున్నారని తెలియుచున్నది. రేషనింగువల్లగాని ఈసమస్య పరిష్కారం కావని తలంచుచున్నారు.

తంజావూరిలో తెనుగుసభ

తిరుపతి, ఫిబ్రవరి 1: ప్రసిద్ధిగైన పుస్తక వ్యాపారస్థులైన శ్రీ యస్. యల్. అయ్యర్‌గారి ప్రయత్నం చేత 29 వ తేదీ "తంజావూర్ తెనుగుసభ" అనుపేరుతో ఒకటి ప్రారంభింపబడెను. పంచద్రావిడ పండిత దేవరకొండ శ్రీ యస్. బాలసుబ్రహ్మణ్య శాస్త్రిగారు తెనుగున సూర్చి మాట్లాడి తెనుగు అనుపదమునకు దక్షిణము అను అర్థమని తెల్పిరి. దక్షిణ దేశమునందు తెనుగుభాష అభివృద్ధికాపల సిదదనియు తెల్పిరి.

మదనపల్లి

ఫిబ్రవరి 1: చిన్నగార్ల రాధాకృష్ణయ్య శెట్టి రెండు పండి పళ్ళెములను దొంగిలించెనను నేరముక్రింద ఇదివరలో నలు పేజస్ట్రేటుగా నుండిన జీవరత్నంనాయుడుగారు విచారించి ముద్దాయి నిర్దోషి యని తీర్పు చెప్పిరి. ప్రాసిక్యూషనువారు అపీలు చేయగా హైకోర్టు పునర్విచారణకు ఉత్తరువుల చేసెను. సబ్ మేజిస్ట్రేటు శ్రీ రంగపిళ్ళగారు పునర్విచారణచేసి 6 నెల్ల కఠినశిక్షను విధించిరి.

నంద్యాల

జనవరి 31: ఆంధ్ర ఆయుర్వేద వైద్య మండలి ఏర్పాటుచేసిన రాయలసీమ ఆయుర్వేద విద్యాలయ ప్రారంభోత్సవమును నిన్న సాయంకాలము, మహానందీశ్వర దేవాలయములో ఆంధ్రమహాసభ కార్యదర్శి శ్రీ గాజిచెర్ల హరిసర్వోత్తమరావుగారు జరిపిరి. శ్రీ పి. వి. శేషయ్యగారు స్వాగతోపన్యాసము చేసిరి. శ్రీయుతులు డి. జగన్నాథస్వామి (హైదరాబాదు) భాస్కరాచార్య రామచంద్రశాస్త్రి (బళ్ళారి) కైప సుబ్రహ్మణ్యశర్మ, వి. వెంకటరామానుజస్వామి, హెచ్. సుబ్బరాయశాస్త్రి, యం. వెంకటశాస్త్రి, హరిసర్వోత్తమరావుగార్లు ఆయుర్వేద అనుష్ఠాన పద్ధతుల గూర్చి ఉపన్యసించిరి.

ఔషధి ప్రస్థానము మహానందిలో యీదినం ప్రారంభమగును. ఫిబ్రవరి 4 వ తేదీని ఆహోబిళమునకు మారును.

విశ్వవిద్యాలయమువారే కోరవలసింది

వెంకటరంగయ్యగారి విరమింపుపై ప్రముఖుల అభిప్రాయాలు

గుంటూరు, ఫిబ్రవరి 1: మామిడిపూడి వెంకటరంగయ్యగారు విశ్వవిద్యాలయ రాజకీయ శాస్త్ర పండితోద్యోగమునుండి పించను పుచ్చుకొన్న సందర్భమున కొంతమంది పురప్రముఖులయభిప్రాయము లీ క్రింద పొందుపరచుచున్నాము.

శ్రీ తెల్లాకుల జాలయ్య

గుంటూరు మునిసిపలు వైస్ చైర్మనుగారు, ఆంధ్ర యూనివర్సిటీ సెనెటు మెంబరైన రావుబహదూర్ తెల్లాకుల జాలయ్య చెట్టిగారు:

ఆంధ్రవిశ్వ విద్యాలయమువారు మామిడిపూడి వెంకటరంగయ్యగారి ఉద్యోగకాలమును పొడిగించి అయిన్ని ఉద్యోగములో ఉంచవలసింది. కొంతమందికి ఉద్యోగకాలమును పొడిగించుటకు వీలున్నప్పుడు రంగయ్యగారివంటి అత్యుత్తమ విఖ్యాత పండితునకు ఆ సౌకర్యమీయకపోవడము అన్యాయంగా వుంది.

శ్రీ నూడభూషి నరసింహాచార్యులు

గుంటూరుహిందూకాలేజి కమిటీజాయింటు కార్యదర్శిగారైన నూడభూషి వెంకట నరసింహాచారిగారు: ఆంధ్ర యూనివర్శిటి సిండికేటు వెంకటరంగయ్యగారి ఉద్యోగి కాలము పొడిగించక చాలా అనుచితంగా ప్రవర్తించింది. ఆంధ్ర యూనివర్శిటీ ప్రతిష్ఠ నిలబెట్టుకోవలంటే వెంకటరంగయ్యగారిని మళ్లీ ఉద్యోగం స్వీకరించమని కోరాలి. సిండికేటు వారభిప్రాయము పూర్తుకొని రంగయ్యగారి ఉద్యోగ కాలము పొడిగించి విశ్వవిద్యాలయ గౌరవమును కాపాడవలెను.

శ్రీ యం. సాంబశివరావు

ఆంధ్రక్రిస్టియను కాలేజి పూర్వపు పండితుడయిన మంత్రిప్రగడ సాంబశివరావుగారు: ఉద్యోగ కాలము పొడిగించడమనడమే నాకసహ్యము. అయితే కొంతమందికి ఉద్యోగకాలము విశ్వవిద్యాలయమువారు పొడిగించి వెంకటరంగయ్యగారి లాంటివారికి ఆ ఉసులుబాటు చేయక పోవడము అన్యాయము.

పురందరదాసు ఉత్సవాలు

మదనపల్లి: శ్రీరామ భక్తసమాజంవారు 25 వ తేదీ ఆర్. శేషగిరిరావుగారి అధ్యక్షతను పురందరదాసు దినోత్సవమును జరిపిరి. యం. కృష్ణమూర్తి కవి, కె.టి.కృష్ణస్వామిగార్లు దాసుగారి జీవితమును గురించి ఉపన్యసించిరి. శంకరనారాయణశాస్త్రి, నాగేశభట్టు, శ్రీమతి శ్యామలరాణి ప్రభాగార్లు సంగీతకచ్చేరి చేసిరి.

బందరు: గొడుగుపేటలోని ఆంజనేయస్వామివారి ఆలయమునందు 25 వ తేదీ సాయంత్రం పురందరదాసు దినోత్సవము జరుపబడినది. శ్రీ పేరుమళ్ల రామచంద్రరావుగారు అధ్యక్షత వహించారు. శ్రీ యం. ముఖ్యప్రాణరావు, శ్రీ కె. అచ్యుతరావు, శ్రీ యస్. వి. సుబ్బారావుగార్లు నాటి కార్యక్రమంలో పాల్గొనిరి.

ద్రోణాచలం: గాన కళాభిమానులు అందరూ చేరిన సాయంత్రం శ్రీ పురందరదాసులవారి యుత్సవమును జరిపిరి. తిరుపతి సోదరీమణులు శ్రీ శ్యామల, సరోజినిగార్లు పాటకచ్చేరి గావించిరి. సభికులు వీరికి "గానకళావాణి" బిరుదమును ప్రసాదించిరి. రెండు రజతపాత్రలతో బహూకరించిరి.

పిండిమోపురం: త్యాగి, యోగి భక్తుడనను పురందరదాసువారి జయంత్యుత్సవం భానువారం సాయంకాలం సత్యసాధన మందిరంలో డి. టి. రావుగారి అధ్యక్షతన క్రింద జరుపబడినది. కర్నాటక సంగీతమునకు వారు చేసిన యుపకృతిసరించిన్నీ వారి జీవితాదర్శముల గురించిన్నీ పెద్దలు మచ్చటించిరి.

త్యాగరాయ వర్ధంతి

కడప, జనవరి 31: నిన్నటిదినం సాయంకాలము శ్రీ యస్. కృష్ణస్వామి, బార్ అట్ లాగారి గృహములో త్యాగరాజవర్ధంతి జరుపబడెను. అనేకమంది పెద్దలు, ప్రేక్షకులు వచ్చియుండిరి.

బాపట్ల:—త్యాగరాజ రాధోత్సవములు ఇచట సంగీతవిద్వాన్ గాన భూషణ నోరి వాగభూషణం, కంఠంమెట్టు మధుసూదనరావుగార్ల యాజమాన్యమున జయప్రదంగా జరుపబడినవి. వెయ్యిమంది బీదలకు అన్నదానము చేయబడెను.

కాళహస్తి:—శ్రీ కుసుమహారనాథకళ్యాణోత్సవం గత 31 వ తేదీన శ్రీ కన్యకాపరమేశ్వరి ఆలయమున జయప్రదంగాజరిగినది. రాత్రి హరనాథనాటకం ప్రదర్శింపబడినది.

నరసిగడ్డపాలెం:— వామిలకోలనుశేషుబ్బారావుగారి పదునెనిమిదవ వార్షికోత్సవంగత 27, 28 తేదీలలో శ్రీ వారి ఆశ్రమంలో నంద మణ్మాభానందస్వామిగారి అధ్యక్షతను జరిగింది.

నుజ్జవల్లేరు:—గత 30 వ తేది నుడివాడ వాస్తవ్యులు శ్రీ అచ్యుతరామశాస్త్రిగారు ఇచట సంగీతసభను జరిపిరి.

లివరజన్

లివరు వ్యాధులన్నిటికి

లివర్జన్ తయారుచేయు విధానము ఏళ్లతరబడి ఓపికతో పరిశోధన, జాగ్రత్తగా రోగులపైన ప్రయోగించుట జరిగిన పిమ్మట లోపరహితముగా చేయబడినది. తరతరాలుగా లివరుకు బలమునిచ్చుటకు శ్రేష్ఠమయినవిగా నిర్ణయించబడిన దేశీయ ఓషధులన్, బి. పి. లో లివరుకు ఉత్తేజము నిచ్చునట్టివియు పిత్తరసమును బయలు వెడలించుచున్నట్టివియు అయిన మంగుటను శాస్త్రీయముగ చేర్చుటవలన అన్నివిధనులయిన లివరు జబ్బులను పోగొట్టు ఈ అమోఘ ఔషధము తయారయినది. లివర్జన్ మలబద్ధకమును పోగొట్టును; జీర్ణశక్తిని బాగా వృద్ధిచేయును; లివరుయొక్క ఒత్తిడిని తగ్గించును.

స్టాండర్డ్

ఫార్మ్యూటికల్ వర్క్స్ లిమిటెడ్, కలకత్తా.

GPK. 24 TG.

స్టాండర్డ్ ఫార్మ్యూటికల్ వర్క్స్ లిమిటెడ్, డిపో,
114, సైనియస్వాయ్ వీధి, పి. టి. సుబ్రాను.

అనుభవ హోమియోపతివైద్యచింతామణి

ఇందు రోగనిదానము, వస్తుగుణదీపిక, చికిత్సావిధానము, ఇంజెక్షన్ వైద్యవిధానము, అనుభవ చికిత్సలు లేటలేఖలలో వ్రాయబడినవి. ఈ గ్రంథము దగ్గరయున్న ప్రతివారును వైద్యము చేసుకొనవచ్చును. నిరపాయకరమగు ఔషధములు. స్వల్పవరము. రు 0-1-8 సుంకముతో 100 మంది రోగులకు ఔషధమియ్యవచ్చును. ఇయ్యది హోమియోపతివైద్యశాస్త్రాలవారి పాఠ్యగ్రంథము. దీని వెల రు. 4/- కొలదిప్రతులుమాత్రమే మిగలవు.

N. B. కాగితమునర పెరుగుటచే యుద్ధానంతరమువరకు తిరిగి ముద్రించబడవు.

హోమియోపతి మెడికల్ హాల్, పింతాడకోటపాడుపోస్టు, విశాఖపట్నంజిల్లా.

మీపుత్రునికి ఒక గొప్పపదవి

భారతీయనౌకాదళం యొక్క కమ్యూనికేషన్స్ శాఖలో

మనసుకు యిష్టమైనపని, మంచి జీతం, చక్కని పురోభివృద్ధి - ఇవి భారతీయనౌకాదళంవారు మీ కుమారునకు యిచ్చెదరు. అతను యువకుడు, సూక్ష్మబుద్ధికలవాడు, ఉన్నతకాంక్షగలవాడు అయి, మెట్రిక్యులేషన్‌గాని దానితో సమానమైన మరోపరీక్షగాని ప్యాసై వున్నట్లయితే భారతీయనౌకాదళంలోని కమ్యూనికేషన్స్ శాఖలో చేరవచ్చును.

ఉచితం:—భోజనం, బట్టలు, బస, వైద్యసహాయం.

మంచి జీతము:—

సాధారణ సిగ్నల్‌మన్ మరియు టెలిగ్రాఫిస్ట్ వీరికి తీరం నెల ఒకటింటికి రూ 60/- లతో ప్రారంభించి రూ 110/- ల వరకు చీఫ్ యోమెన్ ఆఫ్ సిగ్నల్స్ మరియు చీఫ్ పెట్టి ఆఫీసర్ టెలిగ్రాఫిస్ట్‌గా పెరుగును.

రేడియో మెకానిక్కులకు నెలకొకటింటికి రూ 90/- లతో ప్రారంభమై రూ 180/-ల వరకు చీఫ్ రేడియో మెకానిక్కుగా పెరుగును. మెట్రిక్యులేషన్‌గాని, దానికి సమానమైన పరీక్షగాని ప్యాసయి వుండడానికి తోడు రేడియో ఇంజనీరింగులోకూడా ఒక డిప్లమా వుండవలెను.

మంచి పురోభివృద్ధి:—

పెద్ద జీతాలు పొందుటకు, విధించిన పరీక్షలు ప్యాసు కావడానికి వ్యక్తికి గల సమర్థత మీదను, మంచి ప్రవర్తనమీదను, నాయకుడు కావటానికి కావలసిన లక్షణాల మీదను ఆధారపడి యుండును. వారంట్ ర్యాంకుకు ప్రమోషన్ కావటానికి అవకాశాలున్నవి. అందులో జీతాలు నెలకు రూ 300/- ల నుండి, రూ 460/-ల వరకు పెరుగును. సమర్థంమీద పనిజేసే కాలములో కేషన్స్‌కు బదులుగా రోజుకు రూ 2/-ల ఇవ్వబడును.

ఈ క్రింద ప్రకటించినవాటిలో దగ్గరగా నున్న టెక్నికల్ రిక్రూటింగ్ ఆఫీసుకు దరఖాస్తు పెట్టుకొనుము.

పుదుపేట లైన్స్, హంటర్‌రోడ్, మద్రాసు.
'సోరాబ్ మేన్షన్' బందర్‌రోడ్, బెజవాడ.

RIN
ENGLAND
NAVY
COMMUNICATIONS BRANCH

ఆర్.ఐ.ఎన్.
ఇండియా నౌకాదళం
కమ్యూనికేషన్స్‌శాఖ.

శతపుత కృష్ణాభ్రక భస్మం

మగవారి మేహము, అతిమూత్రము, మూత్రపు చురుకు, మంట, ధవళపట్టము, పొడివిన్న, మొదలగు దుష్ట మేహవ్యాధులకు శ్రేష్ఠమైనది. గర్భిణులు గూడ వాడవచ్చును. అనుపానము, పథ్యము మందుతో పంపబడును. 20 దినములకు 1 తులం రూ 4.

చరకాశ్రమము,
92, అగ్రహారం : గుంటూరు.

ఉచితము

మా మినర్వాగోల్డు గురించి అందరికి తెలియజేయుటకుగాను 6 తులి న్యూగోల్డు, ఒకజత వెనిపోసులు, ఒకజత గాజులు, 2 ఉంగరములు మొదలయిన పెట్టుగల కాంపిల్సు. యీ తగ్గింపుపొకర్యం తీసివేయకముందే తీసికొనువారికి చౌకనకు యివ్వవలదినాము. ఇది బంగారు గీటురాతిమీద అసలుబంగారంవలె నుండి, దానితో కలుపుటకు వీలుగా నుండును. సచిత్రమైన కాటలాగు, పూర్తి వివరములు ఉచితము. 3 (2-E6)

NEW GOLD SUPPLY CO., P. B. 89, Amritsar.

ఇంకను మెరుగైన శుద్ధమునకు పెద్దకంపోనీవారి గ్యారంటీ. ఉచితముగా కరపత్రములు.



"స్నేడ్"

గ్రామోఫోన్ సూదులు.

మదరాసు ధరలు

మదరాసు, ఫిబ్రవరి 2:—

వేరుసెనగ: (531 పౌ॥ బా॥ 1 కి పిండి కోస్తా గిడ్డంగులు) గ్రాత్తరకం వెయిటింగు పద్ధతి రు. స్థానికపు డిపో ఆఫీసులకు 68-2-0 మ 71-0 0 వేరుసెనగ నూనె (ఇంగ్లీషు కాంటి 500 పౌండులంటి) 1 కి పెక్కు రకం స్థానికపు ఎక్సుపెల్లర్ సేల్సుటాక్సుతోసహా 170-0-0 పెంకాయనూనె 38 పౌండు గంటకు 1 కి 19-4-9; కొబ్బరిబొరియలు (నిలోను రకం) 1100 కి 130-0-0. 150-0-0; పెంకోరకం కొబ్బరిపిండి 95-0-0. 105-0-0; ఆముదము (మిల్ డిలివరీ) ఎక్సుపెల్లరు పరీ ఇంగ్లీషు కాంటి 500 పౌండులంటి 1 పీపాకు 210-0-0.

పత్తి: కాడ్సుకు 48-8-9. 49-8-3.

బొంబాయి స్టాక్ ధరలు

బొంబాయి, ఫిబ్రవరి 2:—

మార్చి 473 8 0; మే 472-12-0; జూలై 477-8-0;

వెండి, బంగారు ధరలు: వెండి 122-6-0; 120-2-0: బంగారు 71-2 0; 70-13-0; నవరసు 49 2-0.

న్యూయార్కు స్టాక్ మార్కెటు

న్యూయార్కు, ఫిబ్రవరి 2:—

న్యూయార్కు స్టాక్: మార్చి 20.27/20.29; మే 19.97 19.98; జూలై 19.63.19 63; అక్టోబరు 19.16/19.17; డిసెంబరు 18.99 18.99; మిడ్లింగ్ హాలు 21.13; మార్చి (గరిష్ట రకం) 20.29 (ఉదయం 10 గంటలు 1 నిముషం) కనిష్టధర 20.22 (మధ్యాహ్నం 12 గం. 44 నిముషం)

మార్చి వాయిదా ధరలు

నేటి ప్రారంభం వెల	20.29
గతదినం ..	20.23
నేటి ముగింపు వెల	20.27
గతదినం ..	20.19

బహిష్టు యెడుదువల్ల నిలిచిపోయిన "రుతుప్రవర్తిని" ఒక్కదినములో గుణపరిచి, ఋతుస్రావమును యథాప్రకారం చక్కబరచును. ఖరీదు రు 2/8 పోస్టేజి అ.12. "గర్భనిరోధి" "పర్వతి" శాశ్వతమునకు రు 3 కాప్సులికం రు 1-8 పోస్టేజి అ.12. Kaviraj R. CHAKRAVORTY, (A. P. M.) 24, Debendra Ghose Road, Calcutta.

సభ్యుల విధులు ప్రజల కర్తవ్యం

అనంతపురం పురపాలక సంఘ సన్మానానికి సి. వి. రెడ్డిగారి సమాధానం

అనంతపురం, ఫిబ్రవరి 1:

ఆంధ్రదేశములో పారిశ్రామిక ప్రముఖులను శ్రీ బెజవాడ వెంకటరెడ్డిగారు ఆర్యవైశ్య మహాసభకు ఈయూరికి యేతెంచిన సందర్భమున పురపాలక సంఘమువారు వారిని ఆహ్వానించి నిన్న సాయంకాలం కార్సులు హాలులో స్వాగతపత్రి మర్పించి గౌరవించిరి.

రెడ్డిగారు సన్మానమునకు ప్రత్యుత్తరమిచ్చుచు తమ్ము ఇంతగా గౌరవించి నందుకు కృతజ్ఞత వెల్లడించిరి. హిందూదేశములో వివిధ రాజకీయ కక్షలు ప్రబలి దేశమును పాలిస్తాను, హిందూస్థాన్ అనే చీల్చివేయ ప్రయత్నించుచుండగా అనంతపురం పురపాలక సంఘమున మహమ్మదీయ మిత్రుడు అధ్యక్షపదవి నలంకరించుటయు, హిందూ యువకుడు ఉపాధ్యక్షుడుగా నుండి భేదభావములకు చోటివ్వక మైత్రితో మెలగుచుండుట ఆదర్శముగ గ్రహించి దేశమును విభాగించు ఉద్దేశము మానుకొనుట ఉచితమనియు, మునిసిపల్ సభ్యులు తమపై నుండు బాధ్యతను గుర్తించి తమను ఎన్నుకొన్న ప్రజల కష్ట సుఖములను విచారించి పరిరక్షించుటకు, ప్రయత్నించవలెననియు నూచించిరి. ప్రజలు కూడ పౌరధర్మములను గ్రహించి తమ తమ గృహములను పరిశుభ్రముగా నుంచుకొనుటకు ఎట్లు ప్రయత్నింతురో అదే విధముగా తమ పరిసరములను గూడ శుభ్రముగా నుంచుటకు పురపాలక సంఘమునకు సహాయపడవలెనని కోరిరి.

ఈ జిల్లాలో మరల యీమ మాసన్నమగుచున్నట్లు కనపడుచున్నది. కాబట్టి ప్రజలను ప్రజాసంస్థలను కూడ ఎక్కువగా ఆందోళనచేసి ద్రవ్యమంతయు రాష్ట్రకోట్టట మన్న తోడుటకు వ్యర్థపరచకుండా ఈ పైనైనను శాశ్వత జలవసతులు కల్పించుటకు ప్రభుత్వమును ఒత్తిడి పెట్టవలెనని హెచ్చరించిరి.

అనంతపురం వైశ్యహాస్టలు వార్షికోత్సవము

రాయలసీమ కళాశాలలో చదువుచుండు ఆర్యవైశ్య బీదవిద్యార్థులకుగాను ప్రత్యేకముగా ఏర్పడియుండు వసతిగృహముయొక్క వార్షికోత్సవమునిన్న సాయంకాలం బెజవాడ వాస్తవ్యులగు శ్రీ చుండూరి వెంకటరెడ్డిగారి అధ్యక్షతను జరిగెను. వైశ్యమహాసభకు వచ్చిన ప్రముఖులనేకులు సభ నలంకరించిరి. అధ్యక్షులు సభకు వచ్చులోపల నెల్లూరు నుండి వచ్చిన గట్టు సత్యనారాయణగుప్త గారు తమచే రచింపబడిన కొన్ని పద్యములను చదివి సభికులను ఆనందింపచేసిరి. కార్యదర్శి ఎల్లయ్యగారు ఆదాయవ్యయ నివేదికను అర్పించిరి.

వసతిగృహ విద్యార్థుల తరఫున ఆంగ్లములో స్వాగతపత్రి మర్పించబడెను. రెడ్డిగారు ఆంధ్రదేశపు ఆర్థికాభ్యుదయమునకు గానించుచున్న ప్రత్యేకకృషిని శ్లాఘించిరి తెలుగులో అభినందనపద్యములు చదువబడెను.

శ్రీ రెడ్డిగారు విద్యార్థులకు హితోపదేశముచేయుచు కళాశాల విద్యనభ్యసించినంతనే కేవలం ఉద్యోగములకు అనగా సేవకవృత్తికి మాత్రవృత్తికి ప్రయత్నములు చేయుట కూడదనియు, స్వధర్మములను మరచిపోకుండా ఒక నిర్ణీతమగు గురిపెట్టుకొని విద్యనభ్యసించుట మంచిదనియు, ఆంగ్ల విద్యకు అలవరచుకొనుటతోనే వైదిక ధర్మములను మరచిపోక పురుషార్థములను చక్కగా గ్రహించుకొని ప్రవర్తించుటే గాక, విద్యార్థులు సత్ప్రవర్తన, దైవభక్తి గలిగి ధర్మసంస్థల ఔదార్యముతో ఔన్నత్యమునకు వచ్చినమాట మరువక తాము సంపాదించునపుడుకూడ యిట్టి ధర్మసంస్థల నిర్వహించి వాటికి సహకారముచేయుట మరువరాదని హెచ్చరించిరి.

మదనపల్లి శ్రీపాపన్న గుప్తగారు విద్యార్థులు తర్వాత వారి జీవితములందు మెలగవలసిన విధులను గురించి చెప్పి బీద విద్యార్థులకు విద్యాదానము నొసగు ఇట్టి సత్కార్యమునకు ఉదారముగా విరాళము లిచ్చుటకంటె మరియొక్క ఉత్తమదానముండదనియు, ఈ యుద్ధసమయములలో వచ్చిన అమితలాభములను గుర్తించినచో ఈ విరాళములు లెక్కకురావని విజ్ఞప్తిచేసిరి.

శ్రీ తి. వెంగల్వరాయశెట్టిగారి వందనములతో సభ ముగిసెను.

సుమారు ఇరువదివేల రూపాయలు విరాళములు హాస్టలు కిచ్చినకుగాను చందా వేయబడెను. ఇదిగాక ఇద్దరు విద్యార్థులకు సంవత్సరమునకు ఒకొకరికి నూరు రూపాయల ఉచితవేతన మిచ్చుటకు శ్రీ రెడ్డిగారు అంగీకరించిరి.

కిరసనుడబ్బాలు

చెన్నపురి, ఫిబ్రవరి 2:—

తెల్లని కిరసనాయిలు ఖాళీడబ్బాలు 8 గాలనులని రూ 1-11-0లకు విక్రయించుటకు ప్రభుత్వం వారంగీకరించిరి.

శ్రీ వాడ్రేవు వేంకట కృష్ణారావు విద్యార్థి నిలయ వార్షికోత్సవం

రాజమహేంద్రవరము, జనవరి 31:

బీదవిద్యార్థులకు బ్రాహ్మణవిద్యార్థులకు ఉన్నతవిద్య నలపరచుకొనుటకు రాజమహేంద్రవరపు పట్టణములో చాలా అవకాశములున్నవి. పోలవరము జమీందారులగు శ్రీ కొచ్చర్లకోట వెంకటకృష్ణారావుగారి ధర్మపత్ని శ్రీమతి కొచ్చర్లకోట బంగారమ్మగారు 1911 లో సుమారు 18 వేల రూపాయలు ధర్మముగా నిచ్చిరి. 1937 లో వంగలపూడి ఎస్టేటు జమీందారులగు శ్రీ వాడ్రేవు వెంకటకృష్ణారావుగారి ధర్మపత్ని శ్రీమతి వాడ్రేవు జోగమ్మగారు నిరుద్యోగి విద్యార్థుల బిద్యనిమిత్తము 80 వేల రూపాయలను ధర్మముగా నిచ్చిరి. ఈ 80 వేలు కాక 20 వేల రూపాయలు వేదవిద్యానిమిత్తము నిచ్చిరి. బంగారమ్మ, జోగమ్మగార్ల ఫండునుండి ప్రతిసంవత్సరము 30 మంది బీదవిద్యార్థులకు స్టయిఫెండులు యిచ్చుచున్నారు.

1927 నుండి బీదవిద్యార్థుల నిమిత్తము వంగలపూడి ఎస్టేటు జమీందారిణియగు వాడ్రేవు జోగమ్మగారు తమభర్త పేరట శ్రీ వాడ్రేవు వెంకటకృష్ణరాయ విద్యార్థి నిలయము అను పేరట హాస్టలను నడుపుచున్నారు.

శ్రీమతి జోగమ్మగారు చనిపోయినపిమ్మట వారి కుమారులగు శ్రీ వాడ్రేవు వెంకట ప్పారావుగారును, వారి మరిదియగు శ్రీ చోరగుడి వెంకటకృష్ణారావుగారును నాయకత్వము వహించి పై రెండుఫండులను, యీ సంస్థను జయప్రదముగా నడుపుచున్నారు.

శ్రీ వాడ్రేవు వెంకటకృష్ణరాయ విద్యార్థినిలయముయొక్క వార్షికోత్సవము, నిలయములో, నిన్నసాయంకాలము, శ్రీ నందూరి బంగారయ్యగారి అధ్యక్షతక్రింద జయప్రదముగా జరుపబడినది.

యు. యల్. సి. మిషన్ శతవార్షికోత్సవము

రాజమహేంద్రవరము, జనవరి 30:—

జనవరి 29 వ తేదీనుండి యు. యల్. సి. మిషన్ శత వార్షికోత్సవములు సెంట్ పాలుచర్చి ఆవరణలో జరుగుచున్నవి. ఈ సందర్భమున స్త్రీలసభ 29 వ తేదీని శ్రీమతి కె. హెచ్. చంద్రమతిదేవిగారి అధ్యక్షతను జరిగెను. శ్రీమతి కవితిలక పులపర్తి కమలాదేవిగారు సభలో ఉపన్యసించిరి. సాయంకాలము 4½ గంటలకు పురుషులసభ జరిగెను. ఈ సభకు రావుబహద్దరు పోకల గోవిందరావుసాయిడుగారు అధ్యక్షతి వహించిరి. శ్రీ యం. జాన్ యల్ గారు మిషన్ యొక్క చరిత్రను క్లుప్తముగా తెల్పిరి జనాబ్ మీర్ అక్బరీ సాహెబు, శ్రీ కనపర్తి సుందరరావు, శ్రీ పాలకోడేటి సూర్యప్రకాశరావుగార్లు సభలో ఉపన్యసించిరి.

యు. యల్. సి. మిషన్ అధ్యక్షులగు రివరెండు డాక్టరు యఫ్. యల్. లార్మెన్ గారు మిషనువారి చేయుచున్న పనిని గురించి నుడివిరి.

నన్నయ ఆదికవి

శ్రీ వేటూరి ప్రభాకరశాస్త్రిగారి ప్రసంగము

తిరుపతి, ఫిబ్రవరి 1:

మొన్నటిదినము శ్రీ వెంకటేశ్వర సంస్కృత కళాశాలయందు ఆంధ్రవిద్యాభివర్ధినీ సంస్థాధిపత్యమున శ్రీ వేటూరి ప్రభాకరశాస్త్రిగారు "నన్నయకు పూర్వం ఆంధ్రభాషను" గూర్చి తమ మూడవ యుపన్యాసము నొసంగిరి. డా. కే. సి. వరదాచారిగారు అధ్యక్షతవహించిరి.

నన్నయ ఆదికవియనునట్టి కాదని కలవాదపు సాధకబాధకములను పద్మకవి సర్వదేవుల జైనగ్రంథములను నన్నయ గంధవిశేషములను వివరించిరి.

ప్రాతఫైర్లు

మదరాసు, ఫిబ్రవరి 2:—

ఫైరు లేమనింగ ఆర్డరు సవరణ ఉత్తరువు 1944 జనవరి 15 వ తేదీన అమలు జరిగినది. ఇందు రెండు ముఖ్యమయిన మార్పులుగలవు.

(1) ప్రాత ఫైర్లు, ట్యూబులుకూడ యిపుడు కంట్రోలు వస్తువులయినవి కనుక, అనుమతి పత్రం లేనిది వాటిని కొనుటకు వీలు లేదు. అమతింపబడిన వ్యాపారస్థులద్వారానే వాటిని కొనవలెను, విక్రయించవలెను. పెర్మిటులేనిది కొన వీలులేదు.

(2) ఉపయోగంలేని ఫైర్లు ట్యూబులు, క్రొత్తవి కొన్నపుడు వాపసు యివ్వాలి. వాటికిపుడు డబ్బు యివ్వబడదు. క్రొత్తగ కొనేవాటి ధరలోమినహాయించుకోబడును. అట్టి చెడిన ప్రాతవాటిని ప్రభుత్వంవారి స్టాపు రబ్బరు డిపోకు పంపినపుడు డబ్బు యివ్వబడును అని ప్రభుత్వంవారు ప్రకటించిరి.

మదరాసులో కట్టెల రేషనింగు

మదరాసు, ఫిబ్రవరి 2:—

నీలిగిరి సప్లయిసు కమిషనరు యిట్లు ప్రకటించిరి:—

నేటినుండి వంటచెరకు రేషనుకార్డులు ఎ. ఆర్. పి. ఉద్యోగులు అందరికిట్లలో పంచిపెట్టెదరు. 2-4 తేదీలమధ్య ఇంట్లయజమానులు వాటినిగైకొని అందినట్లు రసీదులలో సంతకం పెట్టవలెను. అందనివారు ఎ. ఆర్. పి. పోస్టుగార్డకు పోయి ఫిబ్రవరి 4 వ తేదీ తరువాత తీసుకొనవలెను. వారి వీధిలో కార్డు లేకున్న సర్కిలు రేషనింగు ఆఫీసరుకి దరఖాస్తు పెట్టుకోవలెను.

హోటల్సు, హాస్టల్సు మున్నగువారు తమ పెర్మిట్లు రేషనింగు ఆఫీసు (మౌంటు రోడు) వద్దకు వచ్చి 2-4 తేదీలలోగా తీసుకోవలెను. ఫ్యాక్టరీలలోగాని, ఆఫీసులలోగాని కట్టెల డిపోలున్నచో, అందలి ఉద్యోగులు తమ ఆఫీసు డిపాలలోనే కట్టెల రేషను కార్డులు రిజిస్టరుచేసుకోవలెను. తక్కినవారు కార్డులలో పేర్కొన్న డిపోలో రిజిస్టరు చేసుకోవలెను. 6 గుండ్లకన్న హెచ్చువ రేషను గలవారు రెండుదఫాలుగను, తక్కువ రేషనుగలవారు నాల్గుదఫాలుగను కొనుక్కోవలెను.

చిల్లర దుకాణదారులు కార్డులు రిస్టరయినాక యెంత సరకు కావాలో అంత చెప్పించుటకు ఒక వారంపట్టును. కట్టెలు యిచ్చుట (రేషనింగు) యెపుడు ప్రారంభమగునో మున్ముందు ప్రకటించబడును. రిజర్వుస్టాకు వచ్చేవరకు, కార్డులో పేర్కొన్నంత సరకు లభించదు. అందులో కొంతయే ఒసంగబడును.

ఆంధ్రదేశములోని కాగితపుకర్మాగారము

గవర్నమెంటువారికి విన్నపము

మొన్నమధ్యాహ్నము ఆంధ్రపత్రికర్సు ఎస్సోసియేషన్ వారు డెవలప్ మెంటు శాఖా కార్యదర్శిగారివద్దకు అస్సోసియేషన్ ప్రెసిడెంటు శ్రీయం. రేమానందం బి. ఎ. గారి నాయకత్వమున ఒక డెప్యుటేషను నడిపిరి.

డెప్యుటేషన్ వారు ఉత్తర హిందూదేశమునుండి ఈ వైపుకు రైలువాగినులు రాని కారణమునను, మైసూరు, హైదరాబాదు సంస్థానములలో తయారగు కాగితము ఆయా సంస్థానములుదాటి రావీలులేకుండుటచేతను తెలుగుదేశములోనున్న ఆంధ్రపేపరుమిల్లువారు పబ్లిషర్లకు చాల తక్కువ కాగితము సప్లయిచేయుచుండుటచేతను యేర్పడినకాగితపు కరవునుగూర్చి వివరించిరి.

రైలువాగినుల రవాణాగూర్చియు, ఆంధ్రపేపరుమిల్లువారు తగినంత కాగితము నిమ్నవిపయమునను గవర్నమెంటువారి సాయమునుకోరిరి.

డెవలప్ మెంటు సెక్రటరిగారి విన్నపమును శ్రద్ధతోను ఆదరముతోను విని తగిన తోడ్పాటు నిత్తుమని సెలవిచ్చిరి.

ఉద్యోగుల మార్పు

మదరాసు ఎ. ఆర్. పి. కంట్రోలరుగనున్న డి. హెచ్. లాంగంగారు ఫిబ్రవరి 5 వ తేదీనుండి 6 వారాలు సెలవొసంగబడిరి. వారిస్థానే డి. ఎ. కాలికుగారు, సివిలు డిఫెన్సు డైరెక్టరుగ నియమింపబడిరి.

రా॥ సా॥ సి. డి. సుబ్రహ్మణ్యంగారు, రాజమండ్రి ఆర్ట్సుకాలేజి ప్రిన్సిపాలుగారు ఫిబ్రవరి 5 వ తేదీనుండి 1 నెల సెలవొసంగబడిరి.

టి. కృష్ణ కురూపుగారు, హోండిపార్టుమెంటు అసిస్టెంటు కార్యదర్శి ఫిబ్రవరి 2 నుండి 1 నెల సెలవొసంగబడిరి. వారిస్థానే సూపర్నెంటు సి. ఎస్. డేవిడుగారు నియమింపబడిరి.

సి. వి. యస్. నరసింహారావుగారు, అనంతపురం కఱువు ఎగ్జిక్యూటివు ఇంజనీరు కడప డివిజను స్పెషలు ఇంజనీరుగ మార్చబడిరి.

మదరాసు రేడియో

4-2-1944 శుక్రవారం

(వి. యు. యం. 211 మీటర్లు.) ఉద. 8-30 టి. కామాక్షి వెంకట్రామన్. మ. 1-0 స్త్రీలకై తెలుగులో ప్రసారం. 2-30 హైస్కూల్లకై ప్రసారం. 3-0 రికార్డులు. సా. 4-30 తెలుగులో పిల్లలకై ప్రసారం. 5-30 కే. జే. నాథన్ (వీణ) 6-40 జంత్రపమ్మేళనం. 7-10 సెంబిలక్ష్మయ్య (మురళి) 7-45 వింత ఉద్యోగాలు – తప్పులెన్నడం– తెలుగుప్రసంగం. 8-0 కే. జే. నాథన్ (వీణ) 9-0 తజ్జాతరంగ్ (యస్. బాలచందర్)

మదరాసు 2. ఉ. 7-40; మధ్యా. 2-5 తెలుగులో ప్రసారం. 6-40 రసతరంగిణి (తెలుగు వివిధ వినోదకార్యక్రమం) 7-0 సెంబి లక్ష్మయ్య (మురళి) 7-10 గ్రామీణులకై తెలుగులో ప్రసారం. రా. 9-30 సెంబి లక్ష్మయ్య (మురళి)

బొంబాయి ఆంధ్ర నాయకులు

గుంటూరు, ఫిబ్రవరి 1:

ప్రముఖ చామర్తి నాగేశ్వరరావు, ఫైరవరపు హనుమంతరావుగార్లు (బొంబాయి ఆంధ్రులు) బెజవాడనుండి నిన్నరాత్రి గుంటూరుకు విచ్చేసారు. వారిని గుంటూరుపత్రిక రచయితల సంఘపు కార్యదర్శి కలుసుకొన్నారు.

H. P. P.

ఏ డీలరైన నగదు బిల్లు యివ్వనంటే...

ప్రత్యేకంగా పంట్రోలుచేయబడిన ఆహారధాన్యములు, యితరవస్తువులు తప్ప, మీరు రు 10/-లు అంతకుమైన ఖరీదుగల సరుకులు కొన్నట్లయితే, వాటికి ఏ డీలరయిన నగదు మెమో యివ్వకపోవడము, దాచుకొనుటను, అధికలాభాలను పొందుటను నివారించు 1943 అర్డినెన్సు 10-వ సెక్షనుక్రింద నేరమగును. పదిరూపాయలకు తక్కువ ఖరీదుగల వస్తువులకు మీరు నగదుమెమో అడుగవచ్చును. డీలరు నగదుమెమో యివ్వనని చెప్పుటకు వీలులేదు.

నగదుమెమో అడగండి—అది మీకు నిశ్చయమైన భద్రత.

జ్ఞాపకముంచుకొనుడు:- ప్రతికొనుగోలుదారు ఒక ఇన్స్పెక్టరుగా పనిచేసినంత ఆర్డినెన్సు జయప్రదముగా అమలు జరుగునన్న విషయము జ్ఞాపకముంచుకొనుడు.

ఫ్యాక్టరీ - "తిరుచినాపల్లి" Telegrams: "Santha" Trichinopoly.

ఒరిజినల్

శాంతా వజ్రములు

మిక్కిలి ప్రకాశమైనవి

రిస్టర్డు — రిస్టర్డు



నెం. 61228 రు — నెం. 61228 రు

కమ్మల్ పైజు కమలం 1-కి రు. 1-4-0 చేసరిపైజు కమలం 1-కి రు. 1-0-0

కమ్మల్ పైజు **రాయల్ స్టార్ వజ్రములు** చేసరిపైజు

కమలం 1-కిరు. 1-2 _____ కమలం 1-కి॥ 14

రాళ్లుపెట్టిన నగలు ఆర్డర్లుబట్టి చేసి ఇవ్వబడును. బయటూరు ఆర్డర్లు వెంటనే గమనింపబడును.

ప్రొప్రయిటరు:— వి. పి. నరసిమ్మలు నాయుడు,
షరాపు వ్యాపారం, పెద్దబజారువీధి, తిరుచినాపల్లి.

ఉక్కు అరల ర్యాకులు





దీర్ఘకాలం, నమ్మకంగా పనిచేయుటకు నాణ్యమైన ఉక్కు రేకులతో, చక్కగా డిజైను చేయబడి, బాగుగా తయారు చేయబడిన ఉక్కు అరల ర్యాకులు. రేకులను నునుపుగాను, హెచ్చు తిన్నలు లేకుండా చేయుటకు చుట్టచుట్టి, యంత్రములతో చదునుచేయబడెను. వాటిని బాగా కుంఠిపర్చి, రేకు, త్రుప్పు పట్టనటువంటి పెయింటులతో, స్ప్రేపెయింటుచేసి, అందముగా యినామిలుతో పూర్తి చేయబడినవి.

మరియు సేఫులు, ఖజానాపెట్టెలు, క్యాబినెట్లు, కప్‌బోర్డులు, బీరువాలు, ర్యాకులు మొదలైన ఉక్కుసామానుల భోగట్టాలకు, డిస్ ఇంటిగ్రేటర్లు, గ్రైండింగ్ మిల్లులు, నూనె చెక్కులు, చక్కపొడి మెషీనులు, పవర్ పంపులు (సెంట్రిఫ్యూగల్) వాటి విడిసామానులు వగైరాల భోగట్టాలకు వ్రాసి తెలిసికొన్నడు.

మెస్సర్సు పి. నటేశ మొదలియారు,
59, బ్రాడ్వే, మద్రాసు.

ఫోన్ : 2224 — స్థాపితం 1914

ఫౌండరీ:
నటరాజ్ ఇంజనీరింగు వర్క్సు అండ్ కండిమెంటు ఫ్యాక్టరీ.
5 & 17, లాయర్ చిన్నతంబి మొదలివీధి, కొండితోపు, మద్రాసు. టెలిఫోన్ : 2224 (Extn.)

మెషినరీ బ్రాంచి ఆఫీసు :
17, ఎర్రబాలు చెట్టివీధి, మద్రాసు.
టెలిఫోన్ : 3245

ఆంధ్రపత్రిక

తారణ ఉగాది సంచిక

ఎప్పటివలెనే తారణసంవత్సరమునకు సంవత్సరాది సంచికను సర్వాంగసుందరముగా ప్రకటింపబోవుచున్నాము. సారస్వతాది వివిధ విషయములను గురించి, ఆంధ్రుల సర్వతోముఖమైన ప్రతిభనుచాటుచు వ్రాసిన చక్కనివ్యాసములను, చిత్రములను, ఆంధ్రదేశమునందలి ప్రకృతిసౌభాగ్యమును, చారిత్రకవిశేషములను, క్షేత్రసంపదనుమాపగలిగిన అపూర్వములైన ఛాయాచిత్రములను పంపిమాకు తోడ్పడవలయునని

వ్యాసకర్తలకును,
చిత్రకారులకును
ఇది మా విన్నపము

సంపాదకుడు, ఆంధ్రపత్రిక.

Edited, Printed & Published by S. Sambhu Prasad at the Andhra-Patrika Press, No. 7 Thambu Chetty Street, G.T. Madras.

నేడు 1944 ఫిబ్రవరి 3 తేదీకి **వై. ఎం. సి. ఏ. రెస్టారెంట్** స్థాపించి నేటికి ఒక సంవత్సరమైనది
యెస్‌ప్లనేడ్, మద్రాసు.

పరిశుభ్రతకు, నాణ్యతకు, రుచిరమయిన పాములకు, వెస్టరన్ మరియు యిండియన్ వెజ్జనులుగల రెస్టారెంటు.

జాతకఫలములు

జననతేదీ వేళనుగాని జాతకరంతాలాను నకలుగాని జాతకం లేనివారున్నూ, పుట్టినతేదీ వేళ తెలియనివారున్నూ ఉత్తరం గ్రామము పేరు, దూరము, స్వదారము, శరీరవర్ణము, వదనంపొడవు, సోదరసోదరీలు, దూత్యసౌఖ్యము, విద్య, గృహభూమిపాలన, వాహనయోగము, సంతానము, శత్రుజయము, రోగము, ఋణము, భార్య, భార్యయొక్క ఆయుర్దాయం, భార్యా, పతియొక్క ప్రేమానుబంధము, పితృసౌఖ్యము, భాగ్యము, ఉద్యోగం లేదా వ్యాపారము, లేవనము, బాలారిష్టములు, పర్యటం, నగజన జాతకరంయొక్క చంచలత్వము, యోగాయోగములు మొత్తం 23 ఫలములు వ్రాసి రు 3/- లకు వి. పి. గా పంపబడును. ఇవి సరిగా యున్నయెడల పూర్తిజాతకరమునకు ఆర్డరు యిచ్చిన పై 23 ఫలములకోసం విశాలతరఫలములతోను వ్రాసి రు 5/- లకు పంపబడును, ఒక నం॥ ఫలం నగజన రు 1/-, మానదారీగా నం॥ఫలం రు 3/- జాతకంమీద 5 ప్రశ్నలకు రు 1/-. ఇంతా వివరములను వ్రాయవచ్చును, వ్రాసి ఆర్డరుపరు నగం పొమ్ము అడ్వాన్సు పంపించవలెను.

ప్రొఫెసర్ వి. కె. శర్మ, కర్మజ్యోతిషాలయం, విశాఖపట్టణం.

ఫిబ్రవరి 3-వ తేదీ గురువారం నుండి **సాగర్‌లో** రోజు 3 ఆటలు. మ॥ 3; సా॥ 6-15; రా॥ 9-30 గం॥లకు.

రైట్ ఆనరబుల్ **వి. ఎస్. శ్రీనివాసశాస్త్రి, పి. సి. గారి**

ప్రత్యక్ష యూజమాన్యమున

మ॥ 3 గం॥ లకు గొప్ప ప్రారంభము.

అపూర్వమైన త్యాగముతో కూడిన అమరగాథ

రామాయణము నుండి

ప్రకాశ్ వారి ప్రొడక్షన్

రామరాజ్య

(లేక లవకుశ)

ఇండియాలో ముఖ్యకేంద్రములందు బంగారు పతకములను, రజతోత్సవములను పొందిన పురాణ గాథ.

నటించినది:
శోభన సమర్థ,
(వేం అదిబ్,
ఉమాకాంత్,
తదితరులు.

దైవేక్షణ:—
విజయభట్.

ఆర్ట్ దైవేక్షణ:—
కనక్ దేశాయ్.

3-2-44 తేదీ బెంగుళూరు సిటీ సాగర్‌లో గూడ ప్రారంభము రోజు 3 ఆటలు.

హైదరాబాద్ (డక్కన్) వ్యాలెస్‌లో క్రిక్కిరిసిన ప్రజలకు 4-వ వారం ప్రదర్శింప బడుచున్నది.

ఎవర్‌గ్రీన్ వారి విడుదల.